www.vaarthavedhikasurya.com

RNI NO: TGTEL/25/A0305

# వార్త వేదిక సూర్య

తెలుగు దినపత్రిక

VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY




యాదాద్రి భువనగిరి | బుధవారం 14, జనవరి 2026 | ఎడిటర్ : పోలోజు శ్రీనివాసచారి | సంపుటి : 01 | సంచిక: 233 | పేజీలు: 08 | వెల: 5/-



## కుంభమేళాకు మించి సమ్మక్క-సారలమ్మ జాతర

- రూ.250 కోట్లకుపైగా నిధులతో పనులు
- సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక పర్యవేక్షణ
- మేడారం జాతర ఏర్పాట్లపై మంత్రులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్, సీతక్క సమీక్ష

హైదరాబాద్,జనవరి 13 (వార్త వేదిక సూర్య):
ఈనెల 28వ తేదీ నుండి 31 వ తేదీ వరకు జరిగే మేడారం సమ్మక్క, సారలమ్మ జాతరకు ఈసారి గతంకన్నా రెట్టింపు సంఖ్యలో భక్తులు హాజరయ్యే అవకాశం ఉన్నందున ప్రభుత్వంలోని వివిధ శాఖలు సమన్వయంతో పనిచేసి భక్తులకు ఏవిధమైన ఇబ్బందులు లేకుండా చర్యలు చేపట్టాలని రాష్ట్ర మంత్రులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్, దనసరి అనసూయలు అన్నారు. మేడారం జాతరపై డా. బీ.ఆర్ అంబేద్కర్ సచివాలయంలో జరిగిన ఉన్నత స్థాయి సమీక్ష సమావేశంలో మంత్రులు,అధికారులు పాల్గొన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణ రావు, ప్రత్యేక ప్రధాన కార్యదర్శులు అరవింద్ కుమార్, సబ్యసాచి ఘోష్, అడిషనల్ డీజీలు విజయ్ కుమార్, స్వాతి లక్రా, వివిధ శాఖ కార్యదర్శులు, ములుగు జిల్లా కలెక్టర్ దివాకర తదితర అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ, గత 2024 మేడారం జాతరకు కోటిన్నర మంది హాజరుకాగా, ఈసారి 2026 లో జాతరకు దాదాపు గతంలో ఎన్నడూ లేనివిధంగా రూ. 150 కోట్ల నిధులను మంజూరు చేసి విస్తృత ఏర్పాట్లు చేస్తున్నందున ఈసారి దాదాపు మూడు కోట్ల మంది భక్తులు హాజరవుతారని అంచనా వేస్తున్నామని వివరించారు. సమ్మక్క?సారలమ్మ జాతరను కుంభమేళాకు మించి అద్భుతంగా నిర్వహించి, రాష్ట్ర ప్రభుత్వానికి జాతీయ స్థాయిలో మంచి పేరు తీసుకురావాలని గిరిజన సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అధికారులకు పిలుపునిచ్చారు. ఈ మహాజాతరను విజయవంతంగా నిర్వహించడం ప్రతి అధికారికి ఒక బాధ్యతగా తీసుకుని, ఏ చిన్న లోపం కూడా లేకుండా పకడ్బందీగా ఏర్పాట్లు పూర్తి చేయాలని ఆయన సూచించారు. దేశంలో ఏ రాష్ట్రంలోనూ లేని విధంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఈ జాతరకు రూ.150 కోట్లకుపైగా నిధులు కేటాయించి అత్యంత ప్రాధాన్యతనిస్తోందని తెలిపారు. ఈ నిధులతో మౌలిక వసతులు, భద్రత, రవాణా, పారిశుద్ధ్యం, వైద్య సేవలు వంటి అన్ని విభాగాల్లో సమగ్ర ఏర్పాట్లు చేయనున్నట్లు చెప్పారు. ఏ ఒక్క భక్తుడికి కూడా ఇబ్బంది కలగకూడదన్నదే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేసిన మంత్రి, జాతరకు వచ్చే భక్తులు సులభంగా గమ్యానికి చేరుకునేలా అన్ని ప్రధాన రహదారులు, అంతర్గత మార్గాల్లో స్పష్టమైన దిశా సూచిక బోర్డులు, బ్యానర్లు ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. భక్తులు ఎలాంటి అయోమయానికి గురికాకుండా ట్రాఫిక్ నియంత్రణ పటిష్టంగా ఉండాలని, ప్రత్యేక రూట్ మ్యాప్‌లతో పాటు అవసరమైన చోట వన్‌వే వ్యవస్థ అమలు చేయాలని సూచించారు. ఈ జాతరపై క్యాబినెట్ మొత్తం ప్రత్యేక దృష్టి

మిగతా 2లో..

## 18న మేడారంలో కేబినేట్ భేటీ..?

- 19న మేడారం పనులకు సిఎం ప్రారంభోత్సవాలు
- 19న రాత్రికి దావోస్ వెళ్లనున్న రేవంత్

హైదరాబాద్,జనవరి 13(వార్త వేదిక సూర్య):
ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధ్యక్షతన రాష్ట్ర మంత్రివర్గ సమావేశం ఈ నెల 18న ములుగు జిల్లా మేడారంలో నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించినట్లు తెలిసింది. రాజదాని వెలుపల కేబినేట్ భేటీ జరపాలని నిర్ణయించడం ఇటీవల ఇదే ప్రథమం. అయితే సిఎం షెడ్యూల్ కారణంగా అక్కడ నిర్వహించేందుకు నిర్ణయించినట్లు సమాచారం. దీనిపై అధికారికంగా సమాచారం

మిగతా 2లో..

## వైద్యారోగ్య శాఖలో త్వరలో ఖాళీల భర్తీ

- జాబ్ నోటిఫికేషన్స్ ఇవ్వనున్నట్లు మంత్రి వెల్లడి
- ఉగాది నాటికి సనత్‌నగర్ టిమ్స్ ప్రారంభిస్తామన్న దామోదర

హైదరాబాద్,జనవరి 13(వార్త వేదిక సూర్య):
నిరుద్యోగులకు రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ గుడ్ న్యూస్ చెప్పారు. వైద్యారోగ్య శాఖలో త్వరలోనే మరిన్నీ జాబ్ నోటిఫికేషన్స్ ఇవ్వనున్నట్లు తెలిపారు. ఆరోగ్య శాఖలో గత రెండేళ్లలోనే సుమారు 10 వేల ఉద్యోగాలు భర్తీ చేశామని.. ఇంకో 7 వేలకుపైగా ఉద్యోగాలు భర్తీ అవుతున్నాయని చెప్పారు. మంగళవారం సనత్‌నగర్ టిమ్స్ హాస్పిటల్ నిర్మాణ పనులను మంత్రి దామోదర్ రాజనర్సింహ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఉగాది నాటికి సనత్‌నగర్ టిమ్స్‌ను ప్రారంభిస్తామని చెప్పారు.

మిగతా 2లో..




## వీధి కుక్కల బాధ్యత రాష్ట్రాలదే...!?

- కుక్క కరిచినా అందుకు బాధ్యత వహించాల్సిందే
- అందుకు విధించే జరిమానాలకు సిద్ధంగా ఉండండి
- వీధి కుక్కలకు ఆహారం పెట్టేవారు కూడా దోషులే
- ఘాటు హెచ్చరిక చేసిన సుప్రీం కోర్టు

న్యూఢిల్లీ,జనవరి13(వార్త వేదిక సూర్య):
వీధి కుక్కల అంశంపై సుప్రీంకోర్టు మరోసారి కీలక వ్యాఖ్యలు చేసింది. ఈ వ్యవహారంపై మంగళవారం విచారణ జరిపిన అత్యున్నత



న్యాయస్థానం.. కుక్కల బెడదను అరికట్టేందుకు చర్యలు తీసుకోకపోతే ఆయా రాష్ట్రాలపై భారీ జరిమానాలు వేస్తామని హెచ్చరించింది. ప్రతి కుక్క కాటు కు పరిహారం చెల్లించాల్సిందేనని స్పష్టంచేసింది. వీధి కుక్కల బెడదను నివారించేందుకు రాష్ట్రాలు తగిన చర్యలు చేపట్టాలి. లేదంటే ప్రతి కుక్క కాటుకు, కుక్కల దాడిలో జరిగిన ప్రతి మరణానికి గానూ ఆయా రాష్ట్రాలపై మేం నిర్దేశించిన భారీ పరిహారాలను చెల్లించాలని న్యాయస్థానం స్పష్టం చేసింది.

మిగతా 2లో..

## ప్రారంభానికి ప్రధాని కార్యాలయం సిద్ధం

- సర్వాంగ సుందరంగా రూపు దిద్దుకున్న కొత్త ఆఫీస్
- సేవాతీర్థ్‌లోకి త్వరలోనే మారనున్న మోడీ

న్యూఢిల్లీ,జనవరి 13(వార్త వేదిక సూర్య):
ఢిల్లీలో ప్రతిష్టాత్మక సెంట్రల్ విస్టా ప్రాజెక్టులో భాగంగా నిర్మించిన ప్రధానమంత్రి కొత్త కార్యాలయం ప్రారంభానికి సిద్ధమైంది. రైసినా హిల్ సమీపంలో అత్యాధునిక సౌకర్యాలతో రూపుదిద్దుకున్న ఈ భవన సముదాయంలోకి ప్రధాని నరేంద్ర మోదీ ఈ నెలలోనే మారే అవకాశం ఉందని ప్రభుత్వ వర్గాలు వెల్లడించాయి. నిర్మాణ దశలో 'ఎగ్జిక్యూటివ్ ఎన్‌క్లేవ్' గా పిలిచిన ఈ సముదాయానికి కేంద్ర ప్రభుత్వం 'సేవా తీర్థ్' అని నామకరణం చేసింది. ఈ ప్రాంగణంలో మొత్తం మూడు మెయిన్ బిల్డింగులు ఉన్నాయి. ఒకదాంట్లో

మిగతా 2లో..



## కవితను కాంగ్రెస్ పార్టీలో చేర్చుకునే అవకాశం లేదు



- బిఆర్ఎస్‌కు గతమే తప్ప భవిష్యతు లేదు... రాదు
- కెసిఆర్ కుటుంబ అవినీతిపై కవిత వ్యాఖ్యలే నిదర్శనం
- మీడియాతో పిసిసి చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్

హైదరాబాద్,జనవరి 13(వార్త వేదిక సూర్య):
తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత కాంగ్రెస్‌పార్టీలో చేరబోతున్నారంటూ కొద్దిరోజులుగా వస్తున్న వార్తలపై పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ తోసిపుచ్చుతూ.. అలాంటిదేమీ లేదని అన్నారు. మంగళవారం నాడు మీడియాతో నిర్వహించిన చిట్‌చాట్‌లో పీసీసీ చీఫ్ మాట్లాడుతూ.. కవితను కాంగ్రెస్ పార్టీలో చేర్చుకునే అవకాశమే లేదని స్పష్టం చేశారు. తెలంగాణాలో బీఆర్ఎస్ పార్టీకి గతం తప్ప.. భవిష్యత్తు లేదంటూ వ్యాఖ్యానించారు. కేసీఆర్ కుటుంబ అవినీతి గురించి కవిత నిజాలు చెప్తున్నారన్నారు. తాము చేసిన ఆరోపణలపై కవిత సమాధానం రూపంలో రుజువైందని చెప్పారు. కవిత మాటలతో కేసీఆర్ అవినీతి నిజమని ప్రజలు అర్థం చేసుకుంటున్నారని ఆయన చెప్పారు. సీఎం రేవంత్ రెడ్డికి తెలంగాణా ప్రయోజనాలే ముఖ్యమని.. ఒక్క నీటిబొట్టును కూడా వదలమని తేల్చిచెప్పారు. అజారుద్దీన్, కోదండరామ్ ఎమ్మెల్సీల విషయంలో మంచి స్పందన వస్తోందని నమ్ముతున్నట్లు తెలిపారు. ఏప్రిల్‌లో కార్పొరేషన్ ఛైర్మన్లను భర్తీ చేస్తామని ప్రకటించారు. పదవులు తక్కువ అయ్యాయని... ఆశావహులు ఎక్కువ అయ్యారని తెలిపారు. మున్సిపల్ ఎన్నికల కోసం పార్టీ తరఫున ఒక కమిటీ వేస్తామని.. సర్వేల ఆధారంగా టికెట్లు ఇస్తామని చెప్పారు. గెలిచే అభ్యర్థులకే టికెట్ ఇస్తామని మహేశ్ కుమార్ పేర్కొన్నారు. మున్సిపల్ ఎన్నికల్లో పొత్తుపై పీఏసీలో చర్చించి నిర్ణయం తీసుకుంటామని తెలిపారు. బీజేపీని తెలంగాణాలో నమ్మే పరిస్థితి లేదన్నారు మహేశ్ కుమార్. మత రాజకీయాలు రాష్ట్రంలో నడవవని అన్నారు. రాముడికి, బీజేపీకి సంబంధమేంటి అని ఆయన ప్రశ్నించారు. తాము హిందూ ఆచారాలను పాటిస్తామని.. కానీ హిందూ సెంటిమెంట్‌తో ఓట్లు

మిగతా 2లో..



## ఇరాన్‌తో వ్యాపార దేశాలపై ట్రంప్ అక్కసు

- 25శాతం సుంకాల విధిస్తామని తాజాగా హెచ్చరిక
- ట్రంప్ బెదిరింపులకు లొంగబోమన్న ఖొమేనీ

వాషింగ్టన్,జనవరి13(వార్త వేదిక సూర్య):
ఆర్థిక సంక్షోభం, అంతర్గత తిరుగుబాటు సమస్యలతో సతమతమవుతున్న ఇరాన్‌పై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరో పిడుగు వేశారు. ఇరాన్‌తో వాణిజ్యం చేసే దేశాలపై 25 శాతం

మిగతా 2లో..



## పది నిముషాల ఛాలెంజ్‌కు చెక్

- గిగ్ వర్కర్లపై ఒత్తిడి తగ్గించే విధంగా కీలక నిర్ణయం

న్యూఢిల్లీ,జనవరి13(వార్త వేదిక సూర్య):
టెన్ మినట్స్ ఛాలెంజ్‌పై కేంద్రం తీవ్రంగా స్పందించింది. దీనిని తొలగిస్తూ ఆదేశాలు జారీ చేసింది. ఇటీవల బ్లింకిట్, జెఎటో ఇతర క్విక్ కామర్స్, ఫుడ్ డెలివరీ సంస్థలు కేవలం పది నిమిషాల్లో డెలివరీ సదుపాయాన్ని అందిస్తున్నామని ప్రకటనలు చేస్తున్న విషయం తెలిసిందే. ఈ నిర్ణయంపై గిగ్ వర్కర్స్(డెలివరీ ఏజెంట్స్) తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వాహనాల రిపేర్, ట్రాఫిక్ వల్ల తమకు ఇబ్బందులు కలుగుతున్నాయని వాపోతున్నారు.

మిగతా 2లో..

## రికార్డు స్థాయిలో ధాన్యం కొనుగోళ్లు

- 70.82 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణ
- మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వెల్లడి

హైదరాబాద్,జనవరి13(వార్త వేదిక సూర్య):
ధాన్యం కొనుగోలులో తెలంగాణ రికార్డు సృష్టించిందని పౌరసరఫరాల శాఖ మంత్రి ఎన్.ఉత్తమ్



కుమార్‌రెడ్డి తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ముందెన్నడూ లేని రీతిలో 70.82 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసి రికార్డు నెలకొల్పిందని అన్నారు. 2025–26 ఖరీఫ్ మార్కెటింగ్ సీజన్‌లో రాష్ట్ర ప్రభుత్వం ముందెన్నడూ లేని రీతిలో 70.82 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం

మిగతా 2లో..

## ఉగ్రవాదానికి తెగిస్తే గట్టిగా బుద్ధి చెబుతాం

- ఆపరేషన్ సిందూర్‌లో భూతల దాడులకు కూడా సిద్ధపడ్డాం
- భద్రతా సవాళ్లను ఎదుర్కోవ డంలో భారత్ సైనిక సంసిద్ధత
- షక్సాగామ్ వ్యాలీ ఎప్పటికీ భారత్‌లో భాగమే
- మీడియా సమావేశంలో ఆర్మీ చీఫ్ జనరల్ ఉపేంద్ర ద్వివేది

న్యూఢిల్లీ,(వార్తవేదిక సూర్య):
ఉగ్రవాదులు తెగిస్తే గట్టిగా బుద్ధి చెబుతామని, ఆపరేషన్ సిందూర్




కొనసాగుతోందని, త్రివిధ దళాల సమన్వయానికి ఇది నిదర్శనమని ఆర్మీ చీఫ్ జనరల్ ఉపేంద్ర ద్వివేది అన్నారు. దిల్లీలో జరిగిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ ఆయన ..భద్రతా సవాళ్లను ఎదుర్కోవ డంలో భారత్ సైనిక సంసిద్ధత దీనిద్వారా స్పష్టమైందని పేర్కొన్నారు. ఆపరేషన్ సిందూర్‌ను చాలా కచ్చితత్వంతో అమలుచేశాం.

మిగతా 2లో..



## సీఎం ఫోటోల మార్ఫింగ్ వ్యవహారం

- ఐఎఎస్ మహిళా అధికారిని కించపరచేలా వార్తలు
- రెండు ఘటనలపై సిట్ ఏర్పాటు చేస్తూ డిజిపి ఉత్తర్వులు
- నగర పోలీస్ కమిషనర్ సజ్జన్నార్‌కు సిట్ బాధ్యతలు

హైదరాబాద్,జనవరి13(వార్త వేదిక సూర్య):
హైదరాబాద్ సీసీఎస్‌తో పాటు నారాయణపేట జిల్లా మద్దూర్‌లో నమోదైన సంచలన కేసుల్లో తెలంగాణ డీజీపీ శివధర్ రెడ్డి ప్రత్యేక దర్యాప్తు బృందంను ఏర్పాటు చేశారు. ఈ సిట్‌కు హైదరాబాద్ సీపీ సజ్జనార్ నాయకత్వం వహించనున్నారు. మొత్తం ఎనిమిది మంది సభ్యులతో ఈ ప్రత్యేక బృందాన్ని

మిగతా 2లో..

www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY

# ఉగ్రవాదానికి తెగిస్తే గట్టిగా బుద్ధి చెబుతాం..

(మొదటి పేజీ తరువాయి)

88 గంటల పాటు సాగిన ఆ ఆపరేషన్‌లో మన సైనిక దళాలు అత్యంత సమర్థంగా పనిచేశాయి. ఉగ్ర శిబిరాలను నేలమట్టం చేయగలిగాం. దాదాపు 100 మంది ఉగ్రవాదులను హతమార్చాం. ఆ సమయంలో పెద్దఎత్తున బలగాలను సరిహద్దులకు తరలించాం. పాకిస్థాన్ చిన్న తప్పు చేసినా.. భూతల దాడులను ప్రారంభించేందుకు కూడా నాడు మేం పూర్తి సన్నద్ధంగా ఉన్నాం అని ఆర్మీ చీఫ్ నాటి పరిస్థితులను వివరించారు. అలాగే ఈశాన్య సరిహద్దులో పరిస్థితులు స్థిరంగానే ఉన్నాయని, అయితే అప్రమత్తంగా ఉండటం కీలకమని వెల్లడించారు. చైనా సరిహద్దులోని భద్రత గురించి మాట్లాడుతూ.. భారత మోహరింపులు బలంగా ఉన్నాయని చెప్పారు. భవిష్యత్‌లో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు ఎదురైనా వాటిని సమర్థవంతంగా ఎదుర్కొంటామని పాకిస్థాన్‌కు పరోక్షంగా గట్టి హెచ్చరికలు చేశారు. జమ్మూకశ్మీర్‌లో పరిస్థితులు సున్నితంగానే ఉన్నా.. ప్రస్తుతం అవి నియంత్రణలోనే ఉన్నాయన్నారు. ఇక వివాదాస్పద షక్సాగామ్ వ్యాలీలోని ప్రాంతం తమ దేశంలో భాగమేనని చైనా చేసిన వాదనను భారత్ మరోసారి తిప్పికొట్టింది. ఆ వ్యాలీ అప్పగింతకు సంబంధించి 1963లో పాకిస్థాన్, చైనా మధ్య జరిగిన ఒప్పందం చట్టవిరుద్ధమని జనరల్ ఉపేంద్ర ద్వివేది వెల్లడించారు. ఈ వివాదం పై స్పందించారు. 'షక్సాగామ్ వ్యాలీని చైనాకు అప్పగిస్తూ బీజింగ్‌తో పాకిస్థాన్ చేసుకున్న ఒప్పందం చెల్లదు. ఆ ప్రాంతంలో జరిగే ఏ కార్యకలాపాలను మేం గుర్తించబోం. చైనా-పాక్ ఆర్థిక కారిడార్ విషయానికొస్తే.. అది ఆ రెండు దేశాలు సంయుక్తంగా చేస్తోన్న చట్టవిరుద్ధమైన చర్యగానే మేం పరిగణిస్తాం' అని జనరల్ ఉపేంద్ర ద్వివేది స్పష్టం చేశారు. షక్సాగామ్ వ్యాలీ ప్రాంతంలో చైనా చేపట్టిన అభివృద్ధి పనులపై ఈ నెల 9న భారత్ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసిన సంగతి తెలిసిందే. 'పాకిస్థాన్-చైనా పేర్కొంటున్న 1963 నాటి సరిహద్దు ఒప్పందాన్ని మేం ఎప్పటికీ గుర్తించబోం. దీనిపై మా నిర్ణయంపై మారదు. షక్సాగామ్ వ్యాలీ మా దేశంలో భాగమే అని స్పష్టం చేసింది. దీనిపై చైనా స్పందిస్తూ.. భారత్‌పై అక్కసు వెళ్లగక్కింది. ఆ ప్రాంతం తమ దేశంలో భాగమేనని, అక్కడ తాము చేపడుతున్న అభివృద్ధి పనులపై భారత్ అభ్యంతరం చెప్పడానికి అవకాశం లేదని పేర్కొంది. షక్సాగామ్ వ్యాలీ కీలకమైన కారకోరమ్ రహదారిలో ఉంది.

స్వాత్రంత్యం రాగానే పాకిస్థాన్ దీన్ని ఆక్రమించుకుంది. అనంతరం దీనికి చైనాకు ధారాదత్తం చేసింది. భారత్‌కు చెందిన ప్రాంతాన్ని ఆక్రమించుకుని మరొక దేశానికి ఇవ్వడం అంతర్జాతీయ చట్టాల ప్రకారం విరుద్ధం. ఈ వ్యాలీని బీజింగ్‌కు అప్పగించడం ద్వారా పాకిస్థాన్‌తో చైనాకు రహదారి సౌకర్యం ఏర్పడింది. దీని మీదుగానే చైనా-పాకిస్థాన్ ఆర్థిక నడవాను బీజింగ్ నిర్మిస్తోంది.

## వైద్యారోగ్య శాఖలో త్వరలో ఖాళీల భర్తీ

(మొదటి పేజీ తరువాయి)

హాస్పిటల్ బిల్డింగ్ నిర్మాణ పనులు దాదాపు పూర్తయ్యాయని.. ఎలక్ట్రికల్ వర్క్స్ కొన్ని పూర్తి కావాల్సి ఉందని తెలిపారు. ఆపరేషన్ థియేటర్లు, డయాగ్నస్టిక్స్, ఇతర ఎక్విప్‌మెంట్ ఏర్పాటు కూడా చివరి దశలో ఉందన్నారు. ఇప్పటికే అత్యాధునిక టెక్నాలజీతో కూడిన ఎంఆర్ఐ వంటి భారీ యంత్రాల ఫిట్టింగ్ పూర్తయిందని తెలిపారు. మాది ప్రచార ఆర్భాటం ఉండదని.. ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలన్నదే మా ఆరాటమని పేర్కొన్నారు. అన్నిరకాలుగా పూర్తి స్థాయి సౌకర్యాలతో ఉగాది నాటికి పేషెంట్లకు ఇక్కడ వైద్య సేవలు అందిస్తామని చెప్పారు. వెయ్యి బెడ్ల ఈ హాస్పిటల్‌లో అన్నిరకాల వైద్య సేవలు అందుబాటులోకి తీసుకొస్తున్నామన్నారు. గుండె సంబంధిత వ్యాధుల చికిత్సలకు సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌గా సనత్‌నగర్ టిమ్స్ ఉంటుందని.. ఇక్కడే అవసరమైన రీసెర్చ్ జరుగుతుందని పేర్కొన్నారు. ఇక్కడే అత్యాధునిక ఆర్గాన్ ట్రాన్స్‌ఎలాంటేషన్ సెంటర్ ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. అన్నిరకాల అవయవమార్పిడి సర్జరీలు చేసేలా అత్యాధునిక ఆపరేషన్ థియేటర్లు అందుబాటులో తెస్తున్నామన్నారు. డాక్టర్లు, నర్సులు, పారామెడికల్ సిబ్బందికి ఎలాంటి కొరత ఉండదని తెలిపారు.

## సీఎం ఫోటోల మార్ఫింగ్ వ్యవహారం

(మొదటి పేజీ తరువాయి)

డీజీపీ ఏర్పాటు చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఫొటోలను అసభ్యకరంగా పోస్ట్ చేసిన వ్యవహారంలో తెలంగాణా పబ్లిక్ టీవీ వాట్సాప్ గ్రూప్‌నకు చెందిన కావలి వెంకటేశ్‌పై కేసు నమోదైంది. కాంగ్రెస్ నేత గూళ్ల నరసింహ ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఈ నెల 11న మద్దూర్ పోలీసులు కేసు నమోదు చేశారు. తాజాగా ఓ మహిళా ఐఏఎస్ అధికారిని కించపరిచే విధంగా వార్తలు టెలికాస్ట్ చేసిన వ్యవహారంలో హైదరాబాద్ సీసీఎస్‌లో మరో కేసు నమోదైంది. ఈ కేసులో రెండు తెలుగు న్యూస్ ఛానల్స్, ఏడు యూట్యూబ్ ఛానళ్లపై కేసులు నమోదు చేశారు. ఈ వ్యవహారంపై ఐఏఎస్ అధికారుల సంఘం కార్యదర్శి జయేశ్ రంజన్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు చర్యలు చేపట్టారు.

ఈ రెండు కీలక కేసుల్లో దర్యాప్తు బాధ్యతను సిట్‌కు అప్పగించారు. నారాయణపేట జిల్లా మద్దూర్, హైదరాబాద్ సీసీఎస్‌లో నమోదైన కేసులపై విచారణకు తెలంగాణ ప్రభుత్వం సిట్ ఏర్పాటుచేసింది. హైదరాబాద్ సీపీ సజ్జనార్ నేతృత్వంలో 8 మందితో సిట్ ఏర్పాటు చేస్తూ డీజీపీ శివధర్‌రెడ్డి ఉత్తర్వులు జారీ చేశారు. కావలి వెంకటేశ్ అనే వ్యక్తి సీఎం ఫొటోలను అసభ్యకరంగా రూపొందించి వాట్సప్ గ్రూపులో పోస్ట్ చేశాడు. మహిళా ఐఏఎస్‌ను కించపరుస్తూ వార్తలను ప్రచారం చేయడంపై సీసీఎస్‌లో కేసు నమోదు చేశారు. ఐఏఎస్ అధికారుల సంఘం ఫిర్యాదు మేరకు రెండు తెలుగు న్యూస్ ఛానళ్లతో పాటు ఏడు యూట్యూబ్ ఛానళ్లపై కేసులు పెట్టారు. ఈ రెండు కేసుల వ్యవహారంపై సిట్ దర్యాప్తు చేయనుంది. సిట్‌లో సభ్యులుగా నార్త్ రేంజ్ జాయింట్ సీపీ శ్వేత, చేవెళ్ల డీసీపీ యోగేశ్ గౌతమ్, హైదరాబాద్ అడ్మిన్ డీసీపీ వెంకటలక్ష్మి, సైబర్ క్రైమ్ డీసీపీ అరవింద్ బాబు, విజిలెన్స్ అదనపు ఎస్పీ ప్రతాప్, సీసీఎస్ ఏసీపీ గురు రాఘవేంద్ర, సైబర్‌సెల్ ఇన్‌స్పెక్టర్ శంకర్‌రెడ్డి, సైబర్‌సెల్ ఎస్సై హరీశ్ ఉన్నారు.



## ప్రారంభానికి ప్రధాని కార్యాలయం సిద్ధం

(మొదటి పేజీ తరువాయి)

ప్రధానమంత్రి కార్యాలయం (పీఎంవో) ఉంటుంది. రెండో భవనం నుంచి కేబినెట్ సెక్రటేరియెట్ విధులు సాగుతాయి. మూడో భవనంలో జాతీయ భద్రతా మండలి సెక్రటేరియట్(ఎన్ఎస్-సీఎస్)తో పాటు జాతీయ భద్రతా సలహాదారు (ఎన్ఎస్ఏ) అజిత్ దోవల్ కార్యాలయం ఉంటుంది. కొత్త కార్యాలయంలో విదేశీ ప్రముఖులు, అతిథులతో సమావేశమయ్యేందుకు వీలుగా హై-ఎండ్ రూమ్‌లను రూపొందించారు. ఇవి అత్యాధునిక సాంకేతికతను కలిగి ఉండటమే కాకుండా.. భారతీయ సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబించేలా ఉన్నాయి. ముఖ్యంగా కేబినెట్ సమావేశాల కోసం ఒక హాలును సిద్ధం చేశారు. అధికారుల మధ్య సమన్వయం పెంచేందుకు 'ఓపెన్ ఫ్లోర్' మోడల్‌ను ఇక్కడ అమలుచేస్తున్నారు. కాగా.. స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి ఇప్పటివరకు ప్రధానమంత్రి కార్యాలయం సౌత్ బ్లాక్ నుంచే పనిచేస్తున్నది. తాజా మార్పుతో దశాబ్దాల చరిత్రకు తెరపడనుంది. నార్త్ బ్లాక్, సౌత్ బ్లాక్‌లలో ఉన్న హోం, ఫైనాన్స్, విదేశీ వ్యవహారాలు, రక్షణ శాఖలు ఇప్పటికే కొత్తగా నిర్మించిన 'కర్తవ్య భవన్' కు తరలివెళ్లాయి. ఖాళీ అయిన ఈ పురాతన కట్టడాలను భారీ మ్యూజియంగా మార్చనున్నారు. సేవా తీర్థ్ సమీపంలోనే ప్రధాని కొత్త నివాసం కూడా నిర్మాణం అవుతున్నది. ప్రస్తుతం 7 లోక్ కల్యాణ్ మార్గ్‌లో ఉన్న ప్రధాని నివాసాన్ని కూడా అక్కడికే మార్చనున్నారు.

## కవితను కాంగ్రెస్ పార్టీలో చేర్చుకునే అవకాశం లేదు

(మొదటి పేజీ తరువాయి)

అడగమని తెలిపారు. తనకు, సీఎం రేవంత్ మధ్య మంచి సాన్నిహిత్యం ఉందన్నారు పీసీసీ చీఫ్. మంత్రులకు, సీఎంకు మధ్య ఎలాంటి గ్యాప్ లేదని మహేశ్ తేల్చిచెప్పారు. ఇతర మంత్రుల శాఖల్లో ముఖ్యమంత్రి తలదూర్చరన్నారు. మంత్రులకు పూర్తి స్వేచ్ఛ ఇస్తున్నారని వెల్లడించారు. డీ సెంట్రలైజేషన్ కోసమే మేడారంలో క్యాబినెట్ సమావేశం ఏర్పాటు చేస్తున్నారని పీసీసీ చీఫ్ తెలిపారు. కేసీఆర్.. కుమారుడికి ఒక జిల్లా, కూతురికి ఒక జిల్లా, అల్లుడికి ఒక జిల్లా ఇచ్చారని పీసీసీ చీఫ్ ఆరోపణలు గుప్పించారు. కేసీఆర్ అశాస్త్రీయంగా జిల్లాలను విభజించారని మండిపడ్డారు. శాస్త్రీయంగా జిల్లాల పునర్విభజన చేయాలని కమిటీ వేస్తున్నామని తెలిపారు. సికింద్రాబాద్‌ను ఎవరు ముట్టుకున్నారని తలసాని శ్రీనివాస్ యాదవ్ గాబరాపడుతున్నారని ప్రశ్నించారు. వ్యక్తిగత జీవితాలతో ఆడుకునే హక్కు ఎవరికీ లేదన్నారు. మహిళా అధికారులపై ఆధారాలు లేకుండా వార్తలు రాస్తే ఎంత ఇబ్బంది పడతారో అర్థం చేసుకోవాలన్నారు. సోషల్ మీడియాను కట్టడి చేయాలన్నారు. పదేళ్లలో వచ్చిన ఉద్యోగాలు ఎన్ని.. రెండేళ్లలో ఇచ్చిన ఉద్యోగాలు ఎన్నో నిరుద్యోగులు అర్థం చేసుకోవాలని మహేశ్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు.

## పది నిముషాల ఛాలెంజ్‌కు చెక్

(మొదటి పేజీ తరువాయి)

ఈ అంశంపై కేంద్రం ప్రభుత్వం తాజాగా కీలక ఆదేశాలు జారీ చేసింది. క్విక్ కామర్స్ ప్లాట్ ఫామ్‌లైన బ్లింకిట్, జెప్టో, స్విగ్గీ ఇన్‌స్టామార్ట్ సంస్థలకు '10 నిమిషాల డెలివరీ' విధానం తొలగించాలని కేంద్ర ప్రభుత్వం కీలక ఆదేశాలు జారీ చేసింది.కేంద్ర కార్మిక మంత్రి మన్సుఖ్ మాండవీయ.. బ్లింకిట్, జెప్టో, స్విగ్గీ సహా ఇతర క్విక్ కామర్స్ ప్రతినిధులతో సమావేశమై డెలివరీ భాగస్వాముల భద్రతకు ప్రాధాన్యం ఇవ్వాలని చర్చించారు. కేంద్రం ఆదేశాల మేరకు బ్లింకిట్ వంటి ఈ-కామర్స్ ఫాట్ ఫామ్‌లు 10 నిమిషాల డెలివరీ క్లెయిమ్‌లను తొలగించినట్లు సమాచారం. ఇతర కంపెనీలు తమ బ్రాండ్ ప్రకటనలు, సోషల్ మీడియా ఎలాట్ ఫామ్‌ల నుంచి ఈ డెలివరీ ప్రకటన తొలగిస్తామని ప్రభుత్వానికి హామీ ఇచ్చినట్లు తెలుస్తోంది. డెలివరీ ఏజెంట్లు ఇటీవల చేస్తున్న ఆందోళన దృష్టిలో ఉంచుకుని ఈ నిర్ణయం తీసుకోవడం గిగ్ వర్కర్లకు ఊరట కలుగినట్టు పలువురు వ్యాఖ్యానిస్తున్నారు.

## కుంభమేళాకు మించి సమ్మక్క-సారలమ్మ జాతర

(మొదటి పేజీ తరువాయి)

సారించిందని, మంత్రులందరూ సమన్వయంతో పనిచేస్తూ ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేస్తున్నారని మంత్రి అడ్లూరి తెలిపారు. ఇలాంటి స్థాయి సమిష్టి పర్యవేక్షణ గతంలో ఎప్పుడూ జరగలేదని ఆయన పేర్కొన్నారు. తెలంగాణతో పాటు ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర, కర్ణాటక, ఛత్తీస్‌గఢ్ సహా పలు రాష్ట్రాల నుంచి లక్షలాదిగా భక్తులు వచ్చే అవకాశం ఉన్నందున, అందుకు అనుగుణంగా వసతి, పార్కింగ్, రవాణా సౌకర్యాలను విస్తృతంగా ఏర్పాటు చేయాలని తెలిపారు. పార్కింగ్ విషయంలో వీఐపీలు,సామాన్య భక్తులు అనే తేడా లేకుండా, అందరికీ సమాన సౌకర్యాలు కల్పించాలని స్పష్టం చేశారు.

రాష్ట్ర పంచాయితీ రాజ్, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ (సీతక్క) మాట్లాడుతూ, ఈసారి జాతర ఏర్పాట్లకు రూ. 150 కోట్లతో పాటు గద్దెల పునరుద్ధరణ పనులకు రూ. 101 కోట్లు మొత్తం 251 కోట్లను రాష్ట్ర ముఖ్యమంత్రి మంజూరు చేశారని వివరించారు. జాతరకు వచ్చే ప్రతీ భక్తులకు సాఫీగా దర్శనం లభించేలా ప్రాధాన్యత నిస్తున్నట్టు అన్నారు. ఇందుకు గాను ప్రతీ శాఖ అధికారులు సమన్వయంతో పనిచేయాలన్నారు. రాష్ట్ర స్థాయిలో వివిధ శాఖ కార్యదర్శులు, హెచ్.ఓ.డీ లతో ప్రత్యేకంగా వాట్స్-అప్ గ్రూప్ ను ఏర్పాటు చేసి జాతర నిర్వహణపై ప్రత్యేకంగా పర్యవేక్షించాలని సీతక్క సూచించారు. శానిటేషన్, తాగునీరు, రవాణా, భద్రతాలపై ప్రత్యేకంగా దృష్టి సారించాలని, ప్రధానంగా టాయిలెట్ లను మరింత పెంచాలని కోరారు. జాతర సందర్భంగా గురు, శుక్ర వారాల్లోనే ప్రతి రోజు కనీసం 40 లక్షల మంది భక్తులు ఉంటారని, ఇందుకు అనుగుణంగా ఏర్పాట్లు చేపట్టాలన్నారు. మేడారం జాతరకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 2010 నుండి ప్రతీ సంవత్సరం వస్తున్నారని, వచ్చే వందేళ్లకు సరిపడా అభివృద్ధి కార్యక్రమాలకు మొట్టమొదటిసారిగా పెద్ద ఎత్తున నిధులు మంజూరు చేశారని సీతక్క గుర్తు చేశారు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామ కృష్ణ రావు మాట్లాడుతూ, జాతర నిర్వహణ ఏర్పాట్లపై రాష్ట్ర ముఖ్యమంత్రి నిరంతరం పర్యవేక్షిస్తున్నందున అన్ని శాఖల ఉన్నతాధికారులు జాతర పనులకు సకాలంలో పూర్తయ్యేలా ప్రత్యేక దృష్టి సాధించాలని పేర్కొన్నారు. జాతర సందర్భంగా భక్తులకు చేసిన ఏర్పాట్లు, రవాణా, ఇతర సౌకర్యాలు, భక్తులు పాటించాల్సిన సూచనలపై విస్తృత స్థాయిలో సమాచారాన్ని అందించాలని తెలిపారు. మేడారానికి వచ్చే ప్రధాన రహదారుల్లో ట్రాఫిక్ నియంత్రణకుగాను డ్రోన్ లను ఉపయోగించుకోవాలన్నారు. అదేవిధంగా, జాతర సమాచారాన్ని, నియమ నిబంధనలను తెలియచేసే ప్రత్యేక యాప్ ను/ క్యూ.ఆర్



కోడ్ రూపొందించి విస్తృతంగా ప్రచారం చేయాలని అన్నారు. పార్కింగ్ ఏరియాలలో కూడా ప్రత్యేకంగా వాటర్, ఇతర మౌలిక సదుపాయాలు కల్పించాలని ఆదేశించారు. శానిటేషన్, పరిశు భ్రతపై ప్రత్యేక దృష్టి సాధించాలన్నారు. ప్రస్తుతం మేడారంలో జరుగుతున్న జాతర ఏర్పాట్లు, పురోగతి తదితర విషయాలను తెలియచేసే నివేదికను ప్రతీ రోజూ తమకు సమర్పించాలని సంబంధిత శాఖల కార్యదర్శులను కోరారు. ఈ సందర్భంగా, మేడారం జాతరకు వివిధ శాఖలు చేస్తున్న ఏర్పాట్లు, చేపట్టిన పనులు, వాటి పురోగతి పై ములుగు జిల్లా కలెక్టర్ దివాకర పవర్ పాయింట్ ప్రెసెంటేషన్ ద్వారా వివరించారు. ఈసారి జాతరకు దాదాపు మూడు కోట్ల మంది హాజరవుతారని అంచనా వేసినట్లు తెలిపారు. తదితర ప్రారంభానికి ముందే దాదాపు 30 శాతం భక్తులు సందర్శిస్తారని అన్నారు. జాతర సమయంలో 60 శాతం నుండి 65 శాతం వరకు, జాతర అనంతరం 5 శాతం భక్తులు మేడారం సందర్శిస్తారని వివరించారు. మేడారం జాతరపై ములుగు జిల్లా యంత్రాంగం రూపొందించిన ప్రత్యేక లోగో, యాప్, వీడియోలను మంత్రులు సీతక్క, లక్షణ్ కుమార్, సి.ఎస్ రామకృష్ణరావులు ఆవిష్కారించారు.

## ఇరాన్‌తో వ్యాపార దేశాలపై ట్రంప్ అక్కసు

(మొదటి పేజీ తరువాయి)

సుంకాలను విధిస్తామని హెచ్చరించారు. అమెరికా జోక్యం, ట్రంప్ హెచ్చరికలపై ఇరాన్ సుప్రీం లీడర్ ఆయుతొల్లా ఖమేనీ తాజాగా స్పందించారు. అమెరికాకు వార్నింగ్ ఇస్తూ సోషల్ మీడియాలో ఓ పోస్ట్ చేశారు. శత్రువుల ముందు తలొగ్గేది లేదని గతంలో పలుసార్లు చాటి చెప్పాం. ఇప్పటికైనా అమెరికా మోసపూరిత చర్యలకు దూరంగా ఉండాలి. మా దేశానికి ద్రోహం చేస్తున్న కిరాయి మూకలపై ఆధారపడడం మానెయ్యాలి. ఇరాన్ చాలా బలమైన, శక్తివంతమైన దేశం. శత్రువు గురించి మాకు తెలుసు. వారిని ఎలా ఎదుర్కోవాలో మాకు తెలుసు. వారిని ఎదుర్కోవడానికి మేం ఎల్లప్పుడూ సిద్ధంగానే ఉంటాం' అని ఖమేనీ పోస్ట్ చేశారు. ప్రజలు చేస్తున్న నిరసనలు హింసాత్మకంగా మారడంతో ఇరాన్‌పై సైనిక చర్యను చేపట్టడం గురించి అమెరికా ఆలోచిస్తోంది. ఇరాన్‌పై వైమానిక దాడులు చేయడం ఒక ఆప్షన్‌గా ఉందని ట్రంప్ యంత్రాంగం ఇటీవల ప్రకటించింది. అలాగే ఇరాన్‌తో వాణిజ్యం చేసే దేశాలపై 25 శాతం సుంకాలు విధిస్తున్నట్టు తాజాగా ట్రంప్ ప్రకటించారు. ఇరాన్‌తో వాణిజ్యం చేసే దేశాల్లో చైనా, తుర్కియే, యూఏఈ, భారత్ ముందు వరుసలో ఉన్నాయి.

## వీధి కుక్కల బాధ్యత రాష్ట్రాలదే..!?

(మొదటి పేజీ తరువాయి)

కుక్క కరిచిన ప్రభావం బాధిత వ్యక్తిపై జీవితకాలం ఉంటుందని న్యాయస్థానం పేర్కొంది. ఈ సందర్భంగా వీధి కుక్కలకు ఆహారం పెడుతున్న వారిపైనా కోర్టు అసహనం వ్యక్తం చేసింది. ఏదైనా సంస్థ ఆహారం పెడుతున్న కుక్కల దాడిలో ఓ చిన్నారి మరణిస్తే.. అప్పుడు ఎవరిని బాధ్యుల్ని చేయాలి? ఆ ప్రాణనష్టానికి సదరు సంస్థ బాధ్యత వహించదా అని ప్రశ్నించింది. ఇక, వీధికుక్కలకు ఆహారం పెట్టే వారి గురించి మాట్లాడుతూ.. మీకు శునకాలపై అంత ప్రేమ ఉంటే.. వాటిని మీ ఇంటికి తీసుకెళ్లి పెంచుకోండి. వీధి కుక్కల సమస్య భావోద్వేగభరిత అంశమని అంటున్నారు. మీ భావోద్వేగం కేవలం కుక్కల పైన మాత్రమేనా? మేం మనుషుల గురించి కూడా సమానంగా ఆందోళన



చెందుతున్నాం. కుక్కలు వీధుల్లో తిరుగుతూ ప్రజలను భయపెట్టే పరిస్థితిని మేం ఆమోదించబోం అని ధర్మాసనం వెల్లడించింది. దేశవ్యాప్తంగా వీధి కుక్కల దాడుల ఘటనలు పెరుగుతున్న నేపథ్యంలో గతేడాది నవంబరులో సుప్రీంకోర్టు కీలక ఉత్తర్వులు జారీ చేసిన సంగతి తెలిసిందే. విద్యాసంస్థలు, బస్టాండ్లు, రైల్వేస్టేషన్లు, క్రీడా సముదాయాలు, ఇతర బహిరంగ ప్రదేశాల సమీపంలోని వాటిని షెల్టర్లకు తరలించాలని ఆదేశించింది. ఈ అంశంపై సుప్రీంకోర్టులో విచారణ కొనసాగుతోంది.

## రికార్డు స్థాయిలో ధాన్యం కొనుగోళ్లు

(మొదటి పేజీ తరువాయి)


కొనుగోలు చేసిందని అన్నారు. గతంలో కొనుగోలు చేసిన 70.2 లక్షల మెట్రిక్ టన్నుల రికార్డును ఈ ఖరీఫ్ సీజన్‌లో అధిగమించిందని చెప్పారు. ధాన్యం కొనుగోలు పక్రియలో చారిత్రక మైలురాయి అని అభి వర్ణించారు. పౌరసరఫరాల శాఖ, నీటిపారుదల శాఖలు సమన్వయం చేసుకోవడంతోపాటు రాష్ట్ర రైతుల భాగస్వామ్యంతోనే ఈ రికార్డు సాధ్య మైందని స్పష్టం చేశారు. ధాన్య సంపదకు ప్రతీకగా నిలిచే సంక్రాంతి పండగ చేసుకుంటున్న రైతులకు శుభాకాంక్షలు తెలిపారు.ప్రభుత్వం కొనుగోలు చేసిన 70.82 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యంలో 32.45 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం దొడ్డు రకం కాగా, 38.37 లక్షల మెట్రిక్ టన్నులు సన్నాలని మంత్రి వివరించారు. తెలంగాణలో సాధించిన దిగుబడికిగాను రాష్ట్రవ్యాప్తంగా 13.97 లక్షల మంది రైతులకు మద్దతు ధర అందించామన్నారు.

## 18న మేడారం తరలి వస్తున్న ప్రభుత్వం

### అభివృద్ధి పనులకు సిఎం చేతులమీదుగా ప్రారంభం
### అదేరోజు కేబినేట్ భేటీ కూడా ఇక్కడే ఏర్పాటు
### ఏర్పాట్లను పరిశీలించిన మంత్రి సీతక్క

హైదరాబాద్, (వార్త వేదిక సూర్య):

మేడారంలో జరుగుతున్న సమ్మక్క-సారలమ్మ జాతర ఏర్పాట్లను రాష్ట్ర మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క పరిశీలించారు. జాతర పనులు తుది దశకు చేరుకున్నాయని ఆమె వెల్లడించారు. ఆ తల్లుల దర్శనం కోసం అన్నివర్గాల ప్రజలు ఈ జాతరకు తరలివస్తారన్నారు. దాదాపు రెండు కోట్ల మంది భక్తులు వస్తారని అంచనా వేస్తున్నామని సీతక్క చెప్పారు. ఈ నేపథ్యంలో అన్ని శాఖల సమన్వయంతో పని చేస్తున్నామని వివరించారు. మేడారం భక్తులకు ఇబ్బందులు కలగకుండా ప్రభుత్వం ప్రత్యేక ఏర్పాట్లు చేస్తోందన్నారు. సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ.. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని శాఖలు ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. సీఎం రేవంత్ రెడ్డికి.. సమ్మక్క సారలమ్మ తల్లులతో ఎంతో భావోద్వేగ బంధం ఉందని గుర్తుచేశారు. అందుకే రూ.260 కోట్లతో మేడారం అభివృద్ధి పనులు చేపట్టారని చెప్పుకొచ్చారు. జనవరి 18న మేడారంలో దేవాలయాన్ని ప్రారంభించేందుకు సీఎం విచ్చేయనున్నారని తెలిపారు. ఇక్కడే కేబినెట్ సమావేశం సైతం ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. అంటే.. ఆ రోజు రాష్ట్ర ప్రభుత్వమే మేడారంనకు తరలి వస్తుందన్నారు. మేడారం వచ్చే భక్తులకు త్వరితగతిన అమ్మవార్ల దర్శనం జరిగేలా చర్యలు తీసుకోవాలని దేవాలయ అధికారులను ఆదేశించారు సీతక్క. కనీసం మూడు రోజుల పాటు సంప్రదాయ భక్తులు మేడారంలోనే బస చేస్తారని వివరించారు. అందుకు వారికి అవసరమైన వసతులను కల్పించాల్సి ఉంటుందని స్పష్టం చేశారు. రవాణా, తాగునీరు, శాని టేషన్ సమస్యలు లేకుండా చూడాలని అధికారులను ఆదేశించారామె. అలాగే.. ట్రాఫిక్ సమస్యలు లేకుండా చర్యలు చేపట్టాలని పోలీసులకు స్పష్టం చేశారు మంత్రి. సామాన్య భక్తులు ఆర్టీసీ బస్సుల్లో తరలివస్తారని.. ఈ మార్గంలో నడిచే బస్సుల పర్యవేక్షణ ఉండాలని ఆర్టీసీ సంస్థ ఉన్నతాధికారులకు సూచించారు. సమ్మక్క సారలమ్మ మహా మేడారం జాతరను దృష్టిలో ఉంచుకుని ముందస్తుగానే అన్ని



చర్యలు పూర్తి చేశామని మంత్రి సీతక్క వివరించారు. మేడారం జాతర అధికారిక వెబ్‌సైట్‌ను మంత్రి సీతక్క ప్రారంభించారు. అలాగే.. మేడారం వాట్సప్ చాట్ బాత్‌తోపాటు మొబైల్ యాప్‌నూ విడుదల చేశారు. వెబ్‌సైట్, మొబైల్ యాప్‌లో హెల్త్ క్యాంప్, టాయిలెట్ బాక్సులు, రూట్ మ్యాప్‌లు, ట్రాఫిక్ అప్‌డేట్‌లు, సహాయ కేంద్రాల ఫోన్ నంబర్లు, ఫిర్యాదుల నమోదుకు ప్రత్యేక వ్యవస్థ, నీటి సౌకర్యం తదితర అన్ని సౌకర్యాల సమాచారం కోసం వాట్సాప్ నంబర్ 7658912300 అందుబాటులోకి తీసుకొచ్చినట్లు ఆమె వివరించారు.

## 18న మేడారంలో కేబినేట్ భేటీ..?

(మొదటి పేజీ తరువాయి)

తెలియాల్సి ఉంది. 'సమ్మక్క సారలమ్మ మేడారం మహాజాతర' ఈ నెల 28న ప్రారంభం కానుండడంతో.. సంప్రదాయానికి భిన్నంగా ఈసారి మేడారంలో క్యాబినెట్ భేటీ నిర్వహించనున్నట్లు సమాచారం. 18న ఉదయం ఉమ్మడి ఖమ్మం జిల్లాలో పలు అభివృద్ధి పనులకు సీఎం రేవంత్‌రెడ్డి శంకుస్థాపనలు చేస్తారు. అక్కడే కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశంలో పాల్గొంటారు. అనంతరం సీపీఐ వంద సంవత్సరాల వేడుకకు హాజరవుతారు. అదే రోజు సాయంత్రానికి ముఖ్యమంత్రి సహా మంత్రివర్గం మేడారం చేరుకుంటుంది. 5 గంటల తర్వాత క్యాబినెట్ సమావేశమయ్యే అవకాశాలున్నాయి. 19న ఉదయం అమ్మవార్ల నూతన ప్రాంగణ ప్రారంభోత్సవం, దర్శనం అనంతరం ముఖ్యమంత్రి హైదరాబాద్‌కు తిరుగు పయనమవుతారు. అదే రోజు రాత్రి దావోస్‌కు వెళ్తారు. 18న మేడారంలో నిర్వహించాలని యోచిస్తున్న మంత్రివర్గ సమావేశంలో పలు కీలక అంశాలపై చర్చించనున్నారు. ముఖ్యంగా త్వరలో పురపాలక ఎన్నికలకు నోటిఫికేషన్ విడుదల కానున్న నేపథ్యంలో పట్టణాభివృద్ధి పథకాలపై చర్చించే అవకాశముంది. జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికలపైనా క్యాబినెట్ భేటీలో నిర్ణయం తీసుకునే అవకాశాలున్నాయి. ఫిబ్రవరి 1న కేంద్ర బడ్జెట్ ప్రవేశపెట్టనుండడంతో.. అందుకు అనుగుణంగా శాఖల వారీగా రాష్ట్ర బడ్జెట్ రూపకల్పనపై ముఖ్యమంత్రి దిశానిర్దేశం చేయనున్నట్లు తెలిసింది. రైతుభరోసా నిధుల విడుదల, హ్యామ్ రోడ్లు, తదితర అంశాలపైనా నిర్ణయాలు తీసుకునే అవకాశముంది.








## ఆర్ఎస్ఎస్ ఆధ్వర్యంలో ఘనంగా సంక్రాంతి ఉత్సవం

యాదాద్రి భువనగిరి బ్యూరో, జనవరి 13 (వార్త వేదిక సూర్య): భువనగిరి నగరం జాగృతి కళాశాల లో ఆర్ఎస్ఎస్ వారు సంక్రాంతి ఉత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం లో ముఖ్య వక్త గా ఎర్ర నర్సింగ్ జీ, తెలంగాణ ప్రాంత సహ కార్యవహ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హిందూ జీవన విధానంలో ప్రతి పండగకు ఒక ప్రత్యేకత ఉంటుంది అలాగే సంక్రాంతి పండుగ ఎందుకు జరుపుకుంటారు ప్రత్యక్ష దైవం అయిన



సూర్యుడు ప్రతి మాసం లో ఒక్కో రాశిలోకి ప్రవేశిస్తాడు ఈ మాసం లో మకర రాశి లో ప్రవేశించినందున మకర సంక్రాంతి పండుగ జరుపుకుంటార అని వివరించారు. యువత గురించి మాట్లాడుతూ యువత ఎక్కువ డ్రగ్స్ కు బానిసగా మారుతున్నారు తప్పుదోవ పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. స్వామి వివేకానందను ఆదర్శంగా తీసుకోనీ ఉత్తమ దేశ పౌరులుగా తీర్చిదిద్దబడాలని కోరారు. సాంప్రదాయ వాస్త్రదరణ ధరించాలి ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించి పర్యావరణనీ కాపాడాలి అని కోరారు. ఈ కార్యక్రమంలోదఇటికాల కిష్టయ్య, బాదం ప్రకాష్, తాడెం పాండు, పత్తి వినోద్ లతోపాటు ఆర్ఎస్ఎస్ కార్యకర్తలు 200 మంది పాల్గొన్నారు.

## సర్పంచ్ ఆధ్వర్యంలో ఘనంగా సంక్రాంతి సంబరాలు

రామన్నపేట,జనవరి 13 వార్తా వేదిక సూర్య
భోగారం గ్రామ సర్పంచ్ సాయికుమార్ గౌడ్ ఆధ్వర్యంలో అంగ రంగ వైభవశీగా సంక్రాంతి సంబరాలను నిర్వహించారు. ఈ సందర్భంగా భోగారం గ్రామం లో ముగ్గుల పోటీలు నిర్వహించారు. విజేతలుగా గెలిచిన మహిళలందరికీ



బహుమతులను అందచేశారు. మొదటి బహుమతి-ూా దేవి కి 5116/-, ద్వితీయ బహుమతి 2116/-గోగు అండాలు,తృతీయ బహుమతి కి ఇద్దరు విజేతలు ఎన్నికయ్యారు, వారికి 1016/- ఇవ్వడం జరిగింది. ముత్యాల ముగ్గుల పోటీలో పాల్గొన్నటువంటి మహిళలందరూ కూడా కన్సోలేషన్ బహుమతులు అందజేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో మాజీ సర్పంచ్ అంతటి పద్మ రమేష్ గౌడ్ ముఖ్య విశిష్ట అతిథిగా పాల్గొనడం జరిగింది.మరియు గ్రామ పంచాయతీ ఉప సర్పంచ్ మై కాని ఉమా - మహేష్ యాదవ్, వార్డ్ మెంబర్లు గోగు ప్రమీల రమేష్, బై కాని ఉమా, మేడి ఆంజనేయులు దేవి,కడారి పావని- పాపయ్య, నేరటి సురేష్ మానస,గోగు సురేష్ యాదవ్, వనం అండాలు యాదగిరి, గ్రామ పెద్దలు, ప్రజా ప్రతినిధులు, మహిళలు యువతి యువకులు పాల్గొన్నారు.

## పెద్దమ్మతల్లి ఆలయంలో హెూమం



మోత్కూరు, జనవరి 13 (వార్త వేదిక సూర్య): స్థానిక పెద్దమ్మ తల్లి ఆలయంలో మంగళవారంనాడు అభిషేకం. గణపతిపూజ నిర్వహించి సాయంత్రం హెూమంను ఆలయ అర్చకులు పారునంది లక్ష్మణ మూర్తి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## 108 సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

### 108 జిల్లా ప్రోగ్రామ్ మేనేజర్ మహేష్



మోత్కూరు: జనవరి 13 (వార్తా వేదిక సూర్య:) జిల్లాలో నడుస్తున్న 108 అంబులెన్స్ సేవలు ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని 108 జిల్లా ప్రోగ్రామ్ మేనేజర్ ధూపాటి మహేష్ కుమార్ అన్నారు. మంగళ వారం నాడు ఆయన మోత్కూరులో విలేకరులతో మాట్లాడుతూ 2024-2025ఏడాదిలో. జిల్లావ్యాప్తంగా 12 అంబులెన్స్ వాహనాలలో మెడికల్ 14,689 గర్భిణీలు 1471 రోడ్డు ప్రమాదాలు 2538 గుండె సంబంధిత వ్యాధులు 1038 చేశామని...ప్రజలు కాల్ చేసిన తక్షణమే ఆసుపత్రులకు తరలించడం వంటి కేసులను సురక్షితంగా కాపాడగలిగామని మహేష్ పేర్కొన్నారు.

ప్రతినిత్యం ప్రజలకు అందుబాటులో ఉండే ఈ 108 అంబులెన్స్ సేవలను ఉపయోగించుకోవాల్సిన బాధ్యత ప్రజలపై ఉందన్నారు.

# అభ్యుదయ ఆలోచనలను ఆచరణలో నిలపాలి

### - గంగా రత్నం సంతాప సభలో వక్తల పిలుపు

శ్రీకాకుళం/వార్త వేధిక సూర్య : మూఢనమ్మకాల నిర్మూలన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు రచయిత మామిడి కోదండ రావు తల్లి కీ"శే"మామిడి."గంగారత్నం" సంతాప సభ ఆంధ్రప్రదేశ్ శ్రీకాకుళం జిల్లా మందస మండలం మందస పట్టణంలో జరిగింది. ఈ సందర్భంగా అవయవదానం - అపోహలు - శాస్త్రీయ దృక్పథం అనే అంశంపై ప్రజా విజ్ఞాన వేదిక మందస, ఎస్.ఎం.ఆర్ ఫౌండేషన్ వారు సంయుక్తంగా అవగాహన సదస్సు నిర్వహించారు. సభ ప్రారంభానికి ముందుగా గంగారత్నం గారిపై నెయ్యిల చంద్రయ్య జోహార్లు అర్పిస్తూ గీతాలను ఆలపించారు. వహించారు. ఉదయం 9గంటల 30నిమిషములకు సి.పి.ఎం పార్టీ సీనియర్ నాయకులు కామ్రేడ్ పాతిన. కృష్ణమూర్తి ఆమే వంశ స్థూపాన్ని ఆవిష్కరించారు. అనంతరం ప్రజా విజ్ఞాన వేదిక కన్వీనర్ మార్పు జగన్మోహనరావు అధ్యక్షత విహించారు. అధ్యక్షపన్యాసంలో అయన మాట్లాడుతూ సర్వేంద్రియానాం నయనం ప్రధానం అని అటువంటి నయనాలను గంగా రత్నమ్మగారు సమాజానికి వితరణ చేసి ఆదర్శప్రాయంగా నిలివడమే కాకుండా అమరజీవి గానే ఉంటుందని కొనియాడారు. సిపిఎంఎల్ లిబరేషన్ రాష్ట్ర కమిటీ నాయకులు కామ్రేడ్ మద్దిలి మల్లేశ్వరరావు గారు గంగారత్నం కి నివాళులర్పిస్తూ మనువాద బీజేపీ ప్రభుత్వాన్ని దుయ్యబట్టారు. మోడీ చేస్తున్న దోపిడీని కప్పిపుచ్చుకోవడానికి సమాజంలో మూఢనమ్మకాలనే ప్రేరేపిస్తున్నాడని ఆవేదన వ్యక్తం చేశారు. గంగా రత్నం మరణం సందర్భంగా ఆమె కుటుంబ సభ్యులు శాస్త్రీయ దృక్పథం వైపు నిలిచి సమాజానికి సందేశాన్ని అందించారని కొనియాడారు. సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ జిల్లా కార్యదర్శి కామ్రేడ్ వంకల మాధవరావు మాట్లాడుతూ నియోజకవర్గ కేంద్రమైన పలాస లాంటి పట్టణంలో కూడా ఆక్సిజన్ సేవలు అందుబాటులో లేకపోవడం విచారకరమని ఆవేదన వ్యక్తం చేశారు. దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తామని చెప్పుకుంటున్న కూటమి ప్రభుత్వం ప్రజలకు కనీసం వైద్యాన్ని అందించలేకపోతుందని దుయ్యబట్టారు. అంతర్జాతీయ సమాజం ముందు మోడీ సూడో సైన్స్ కోసం మాట్లాడుతూ భారతదేశం పరువు తీస్తున్నాడని ఆవేదన వ్యక్తం చేశారు.

కుప్పిలి.కామేశ్వరరావు మాట్లాడుతూ ఒక మనిషి చనిపోతూ 8 మందికి అవయవ దానం చేయగలరని, ఆయువు తీరిన తర్వాత అవయవాలను అవసరమైన వాళ్లకు ఇచ్చి ఆదుకోండి అమరజీవిగా నిలవండి అనుకొనియాడారు.అవయవదానాలు రెండురకాలని తెలియజేశారు. చిన్న పిల్లల నుంచి వృద్ధుల వరకు ఎవరయినా




అవయవ దానం చేయవచ్చని అన్నారు. పాతిన కృష్ణమూర్తి మాట్లాడుతూ అవయవాలు చనిపోయిన తర్వాత మట్టిలో కలిపి వేయుటకంటే అవసరమైనవాళ్లకు ఇస్తే ఈ సమాజానికి ఎంతగానో ఉపయోగపడతాయని,మూఢనమ్మకాలతో,అపోహలతో చాలా మంది దీనికి ఒప్పుకోవడం లేదు కాబట్టి యిటువంటి సదస్సులు గ్రామాలలో, సమాజంల్లో ఏర్పాటు చేయాలని చెప్పారు. బమ్మిడి.అరుణ, ఆనందరావు మాట్లాడుతూ గంగారత్నం కుటుంబంతో నాకు దశాబ్దాల కాలంగా అనుబంధం ఉందని అన్నారు. సమాజం పట్ల ఎంత నిబద్ధత కలిగిన కుటుంబమని అన్నారు. నల్ల. హడ్డి మేష్టారు మాట్లాడుతూ మూఢ నమ్మకాలు.అపోహలకు గలకారణాలు వివరించారు.వాటిని నివారించ వలసిన బాధ్యత సమాజం కోశం పనిచేసే మేధావుల పైనవుందని గుర్తు చేశారు. మండలాధ్యక్షులు డొక్కరి.దానయ్య మాట్లాడుతూ ఇలాంటి అవగాహనా సదస్సులు అన్ని గ్రామాలలో ఏర్పాటు చేస్తే ఎంతో మందికి మేలు జరుగుతుందని అన్నారు. గంగారత్నం కుమారుడు కోదండరావు, నేను ఇంటర్మీడియట్లో సహ విద్యార్థులం. విప్లవ కమ్యూనిస్టు పార్టీలో ఇద్దరం పనిచేసినప్పటికీ ఇప్పటివరకు ఎర్రజెండా నీడలోనే ఉంటూ రచయితగా మూడు పుస్తకాలు రాసి సమాజానికి అందించారని అన్నారు. పోలయ్య, గంగారత్నంగారు సమాజానికి అవసరమైన ఒక బిడ్డను అందించి నందుకు ఈ సందర్భంగా వారికి నివాళులు తెలిపారు. బెందాలం కృష్ణరావు మాట్లాడుతూ సమాజం మూఢాచారంలోనికి దిగబడు తున్న నేపథ్యంలో శాస్త్రీయ దృక్పథం వైపు నిలవడమన్నది ఒక సవాల్ గా నిలిచిందని అన్నారు. సోషల్



వర్కర్ గిన్ని తిరుపతిరెడ్డి మాట్లాడుతూ గంగా రత్నం పోలయ్య కుటుంబంతో మాకు ఆరు దశాబ్దాలు నుండి సంబంధాలు ఉన్నాయని అన్నారు. సమాజంలో ప్రజలను ప్రేరేపించే దిశగా ఆలోచింపజేసే దిశగా వాళ్ళ కుటుంబం నిలిచిందని అన్నారు. అనేక ఆటంకాల మధ్య శాస్త్రీయ దృక్పథనికి కట్టుబడి సమాజం మార్పు కోసం కృషి చేస్తున్న కోణం నుండి వాళ్ళ కుటుంబాన్ని పరిశీలించాలని అన్నారు. చైతన్య రైతు సంఘం నాయకులు. మాధవరావు , వంశధార సాధన కమిటీ నాయకులు హేమారవు చౌదిరి , పురుషోత్తం బెహరా , మామిడి. గంగారత్నం సేవలు కొనియాడుతూ ఆమె కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలిపి నివాళులర్పించారు. కార్య క్రమం అనంతరం గంగారత్నం, పోలయ్య గారి జ్ఞాపిక లను అందజేసారు. ప్రజా విజ్ఞాన వేదిక మందస సభ్యులు శ్రీ పులారి.దుర్యోధన, గొలుసు.మురళీ కృష్ణ దేవాది.నారాయణరావు డొక్కరి ధర్మారావు, మట్ట ఆనందరావు, ఇప్పిలి ధనరాజు, నవీన్ రెడ్డి, సబ్బి వీరస్వామి, మద్దు తాతరావు, అప్పారావు, మట్ట కేశువరావు, మదకల ప్రశాంతు, జే భాస్కరరావు, సి.ఐ.టి.యు నాయకులు టోంప లక్ష్మీనారాయణ, అల్లాడ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## పదవ తరగతి పాస్ కొరకు జట్టు కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన కలెక్టర్

యాదాద్రి భువనగిరి బ్యూరో, జనవరి 13 వార్తా వేదిక సూర్య
పదవ తరగతి విద్యార్థుల విద్యా ప్రగతిని మరింత మెరుగుపరచమే లక్ష్యంగా విద్యార్థులను జట్టు గా ఏర్పాటు చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ హనుమంత రావు అన్నారు.

మంగళవారం బీబీనగర్ మండలం కొండమడుగు గ్రామంలో పదవ తరగతి విద్యార్థులను జట్టు గా ఏర్పాటు చేయడం జరిగింది ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ...పదవ తరగతి అనేది విద్యార్థుల భవిష్యత్తుకు ఎంతో కీలకమని, ప్రతి గ్రామంలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించేందుకు అధికారులు, ఉపాధ్యాయులు, గ్రామంలో , విద్యావంతులైన యువత,స్వచంధంగా జట్టు గా ఏర్పడి ఇప్పటినుండి వార్షిక పరీక్షలు వచ్చే వరకు వారికి చదువులో ఎలాంటి సందేహాలు ఉన్న నివృత్తి చేస్తూ పదో తరగతి పాస్ అయ్యే వరకు బాధ్యత తీసుకోవడం మంచి పరిణామం అన్నారు. విద్యార్థులు సబ్జెక్టులలో వెనకబడి ఉన్న విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ తీసుకొని దిశా నిర్దేశం



చేయాలన్నారు. వి నిరంతరం సంప్రదింపులు జరుపుతూ చదువులో ఎదురయ్యే సమస్యలను పరిష్కరించాలన్నారు. పదవ తరగతి చదువుతున్న విద్యార్థుల తల్లిదండ్రులు వారి పిల్లలకు చదువుకోవడానికి మంచి వాతావరణ పరిస్థితులు కల్పించాలన్నారు. టీవీ , సెల్ ఫోన్, తదితర వస్తువులు చూడటం బంద్ చేసి చదువుపై దృష్టి సారించాలన్నారు. ముఖ్యంగా విద్యార్థులు ఆట,పాటలు పక్కన పెట్టి రోజు ఉదయం 4 గంటలకు లేచి శ్రద్ధగా చదవడం అలవాటు చేసుకోవాలన్నారు.

పదవ తరగతి మీ జీవితంలో చాలా ముఖ్యమైన మలుపు అని సూచించారు. పదవ తరగతి పాస్ అయితే పై చదువులకు సులభంగా వెళ్లొచన్నారు. జీవితంలో మంచిగా స్థిర పడాలంటే పదవ తరగతి పాస్ అయ్యి మంచి ఉత్తీర్ణత సాధించాలన్నారు. తదనుగుణంగా విద్యార్థుల తల్లిదండ్రులు కూడా పిల్లల చదువుపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఉత్తమ ఫలితాలు సాధించాలని జిల్లా కలెక్టర్ ఆకాంక్షించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి సత్యనారాయణ, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.


# పకడ్బందీగా మున్సిపాలిటీ ఎన్నికలు నిర్వహించాలి

### - అదనపు కలెక్టర్ భాస్కరరావు

యాదాద్రి భువనగిరి బ్యూరో, జనవరి 13 (వార్తా వేదిక సూర్య): మున్సిపాలిటీ ఎన్నికల నిర్వహణలో ప్రతీ ఒక్క అధికారి పాత్ర కీలకమైనదని, విధులు నిర్వహించే అధికారులు సమన్వయము గా పని చేయాలనీ స్థానిక సంస్థ ల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు తెలిపారు. పంచాయతీ ఎన్నికల నిర్వహణ కి సంబందించి ,రిటర్నింగ్ అధికారులు,అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులకి ఎన్నికల విధులు, బాధ్యత లు, నియమ నిబంధన ల పైన శిక్షణ కార్యక్రమన్ని మంగళవారం కలెక్టరెట్ సమావేశ మందిరం లో ఏర్పాటు చేసారు.

ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ మున్సిపాలిటీ ఎన్నికలకు సంబంధించిన నియమ నిబంధనలపై సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని... ఎన్నికల విధులను అధికారులు పకడ్బందీగా నిర్వహించాలని తెలిపారు.

అధికారులు తమకు ఇచ్చిన హ్యాండ్‌బుక్‌ను క్షుణ్ణంగా చదివి ప్రతీ అంశంపై అవగాహన కలిగి ఉండాలని, ఎన్నికల నిర్వహణలో ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా పారదర్శకంగా విధులు నిర్వహించాలని తెలిపారు.



మాస్టర్ ట్రైనర్లు ఇచ్చే శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని, నిర్వహణ ప్రక్రియలో ఏమైనా సందేహాలు, అపోహాలు ఉంటే నివృత్తి చేసుకోవాలని సూచించారు.నామినేషన్ల స్వీకరణ నుండి ఫలితాల ప్రకటన వరకు తీసుకోవాల్సిన చర్యలు, నిర్వర్తించాల్సిన బాధ్యతలకు సంబంధించి ఎన్నికల విధులు నిర్వహించే అధికారులు చెక్ లిస్ట్ తయారుచేసుకోవాలన్నారు.మున్సిపాలిటీ ఎన్నికల విధులను ప్రతీ ఒక్కరు సజావుగా నిర్వహించాలన్నారు. నామినేషన్ స్వీకరణ, పరిశీలన, ఉప సంహారణ, పోలింగ్, కౌంటింగ్ నిర్వహణ కి



సంబందించిన ప్రక్రియ మొత్తం ఎన్నికల సంఘం నియమ నిబంధనలకు అనుగుణంగా జరగాలన్నారు.

ఈ కార్యక్రమం లో రెవిన్యూ డివిజనల్ అధికారి కృష్ణా రెడ్డి , మాస్టర్ ట్రైనర్లు నర్సిరెడ్డి, హరినాధ్ రెడ్డి పాల్గొన్నారు.

## గృహజ్యోతి వినియోగదారులకు లేఖల పంపిణీ..

మోత్కూరు, జనవరి 13 (వార్త వేదిక సూర్య) :రాష్ట్ర ప్రభుత్వం పేదలకు అందిస్తున్న 200 యూనిట్ల ఉచిత విద్యుత్ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని విద్యుత్ శాఖ ఏఈ ప్రభాకర్ రెడ్డి కోరారు. మంగళవారం నాడు మోత్కూరు మున్సిపల్ కేంద్రంలో డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క ఆదేశాలను అనుసరిస్తూ విద్యుత్ వినియోదారులతో అధికారులు మెరుగు పర్చాలని ఉద్దేశంతో గృహ జ్యోతి వినియోదారులకు తమ సిబ్బందితో ఇంటింటికి వెళ్లి నూతన సంవత్సర, సంక్రాంతి శుభాకాంక్షలను కూడిన డిప్యూటీ సీఎం విక్రమార్క పంపించిన సందేశ లేఖలను గృహ



దారులకు అందించినట్లు ప్రభాకర్ రెడ్డి తెలిపారు. కార్యక్రమంలో లైన్ మేన్లు, అసిస్టెంట్ లైన్ మేన్లు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా తాజ్‌పూర్‌లో ముగిసిన ముగ్గుల పోటీలు

### ఉత్సాహంగా పాల్గొన్న మహిళలు

### విజేతలకు నగదు బహుమతులు అందజేసిన సర్పంచ్ ర్యాకల సంతోష శ్రీనివాస్

భువనగిరి జనవరి 13 /వార్త వేధిక సూర్య : భువనగిరి మండల పరిధిలోని తాజ్ పూర్ గ్రామంలో గ్రామ పంచాయతీ కార్యాలయం దగ్గర సర్పంచ్ ర్యాకల సంతోష శ్రీనివాస్ ఆధ్వర్యంలో మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించారు . ముగ్గుల పోటీలో మహిళలు ఉత్సాహంగా పాల్గొన్నారు . విజేతలుగా నిలిచిన మహిళలకు గ్రామ సర్పంచ్ ర్యాకల సంతోష





శ్రీనివాస్ చేతుల మీదుగా మొదటి బహుమతి 2500 రూపాయలు, ద్వితీయ బహుమతి 1500 రూపాయలు, తృతీయ బహుమతి 1000 రూపాయల నగదు బహుమతులు అందజేశారు. ముగ్గుల పోటీలో పాల్గొన్న ప్రతి మహిళలకు ప్రోత్సాహక బహుమతులు అందజేశారు . ఈ సందర్భంగా సర్పంచ్ ర్యాకల సంతోష శ్రీనివాస్ మాట్లాడుతూ తాజ్ పూర్ గ్రామ ప్రజలకు, మహిళా సోదరీమణులకు సంక్రాంతి శుభా కాంక్షలు తెలిపారు. ముగ్గుల పోటీలో విజేతలుగా నిలిచిన మహి ళలకు , పోటీలో పాల్గొన్న ప్రతి మహిళా సోదరికి శుభాకాంక్షలు తెలిపారు . గ్రామంలోని ప్రతి కుటుంబం ఆనందంగా సంక్రాంతి పండుగ జరుపుకోవాలని కోరుకుంటున్నానని అన్నారు. గ్రామ పంచాయితీ పాలక వర్గ సభ్యులకు , గ్రామ సిబ్బందికి , గ్రామ ప్రజలకు భోగి సంక్రాంతి కనుమ శుభాకాంక్షలు తెలిపారు.



## 4నెలలుగా జీతాలు లేవని ఎన్‌హెచ్ఎం అవుట్‌సోర్సింగ్ ఉద్యోగుల ఆవేదన

భువనగిరి, జనవరి 13 (వార్తా వేదిక సూర్య): జాతీయ ఆరోగ్య మిషన్ (ఎన్ హెచ్ ఎం) పరిధిలో అవుట్ సోర్సింగ్, కాంట్రాక్ట్ విధానంలో పనిచేస్తున్న ఉద్యోగులకు గత నాలుగు నెలలుగా జీతాలు చెల్లించకపోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు ఉద్యోగులు ఆవేదన వ్యక్తం చేశారు. సకాలంలో జీతాలు రాకపోవడం వల్ల కుటుంబ పోషణ, పిల్లల చదువు, ఇళ్ల అద్దెలు, వైద్య ఖర్చులు భరించలేని పరిస్థితి నెలకొందని వారు తెలిపారు.ప్రభుత్వ ఆసుపత్రులు, వైద్య కళాశాలలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో నిరంతరం సేవలు అందిస్తున్నప్పటికీ తమకు కనీస ఆర్థిక భద్రత లేకుండా పోయిందని ఉద్యోగులు పేర్కొన్నారు. పలుమార్లు అధికారుల దృష్టికి సమస్యను తీసుకెళ్లినా ఇప్పటివరకు స్పష్టమైన పరిష్కారం లభించలేదని వాపోయారు.ఈ నేపథ్యంలో బకాయి జీతాలు వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ, జీతాలు చెల్లించని పక్షంలో ఈ నెల 22న హైదరాబాద్ కోఠి లోని ఎన్‌హెచ్ఎం కార్యాలయం ఎదుట భారీ ధర్నా నిర్వహిస్తామని ఉద్యోగులు హెచ్చరించారు. ఈ విషయమై సంబంధిత అధికారులకు అధికారికంగా నోటీసులు అందజేశారు.ఈ నోటీసులను వైద్య కళాశాల సూపరింటెండెంట్ డాక్టర్ పాండు నాయక్, ఆర్ఎంవో డాక్టర్ రాజేందర్ తో పాటు డిఎం హెచ్ వో కార్యాలయంలోని ఇన్‌వార్డ్ విభాగానికి సమర్పించినట్లు వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఫిజియో థెరపిస్ట్ డాక్టర్ షాహిద్ అలీ, మొహమ్మద్ అజెమొద్దీన్, సుమలత, గీతారాణి, నాగ భారతి, పి. అనిత, బి అనిత, టి. అనిత తదితరులు పాల్గొని తమ సమస్యలను వివరించారు.

www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY







# భారతదేశానికి అపారమైన యువశక్తి

- ప్రతిభావంతులైన యువ క్రీడాకారులను ప్రోత్సహించాలి
- స్వామి వివేకానంద 25వ సిల్వర్ జూబ్లీ కబడ్డీ పోటీలను ప్రారంభించిన కేంద్ర మంత్రి గంగాపురం కిషన్ రెడ్డి
- జిల్లా బిజెపి అధ్యక్షులు పంతంగి రాజ్ భూపాల్ గౌడ్
- మహేశ్వరం నియోజకవర్గ బిజెపి ఇంచార్జ్ అందెల శ్రీరాములు యాదవ్

**మహేశ్వరం, జనవరి 13, (వార్త వేదిక సూర్య):** భారతదేశానికి అపారమైన యువశక్తి ఉందని కేంద్ర మంత్రి గంగాపురం కిషన్ రెడ్డి అన్నారు.స్వామి వివేకానంద గారి జన్మదినాన్ని పురస్కరించుకొని మహేశ్వరం నియోజకవర్గం, మహేశ్వరం మండలం పెండ్యాల గ్రామంలో నిర్వహించిన 25వ సిల్వర్ జూబ్లీ స్వామి వివేకానంద కబడ్డీ చాలెంజ్ టోర్నమెంట్ కు ముఖ్య అతిథులుగా కేంద్ర మంత్రి గంగాపురం కిషన్ రెడ్డి హాజరై ప్రారంభించడం జరిగింది. ద

ఈ సందర్భంగా కిషన్ రెడ్డి మాట్లాడుతూ, భారతదేశానికి అపారమైన యువశక్తి ఉందని, ఆ యువశక్తే 'వికసిత్ భారత్' లక్ష్యాన్ని సాధించే ప్రధాన శక్తిగా మారనుందని పేర్కొన్నారు. క్రీడల ద్వారా యువతలో క్రమశిక్షణ, ఐక్యత, నాయకత్వ లక్షణాలు పెంపొందుతాయని, స్వామి వివేకానంద బోధనలు యువతకు మార్గదర్శకంగా నిలుస్తాయని ఆయన అన్నారు. మన ప్రియతమ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రభుత్వం క్రీడల అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తూ, ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల నుంచి వచ్చే ప్రతిభావంతులైన యువ క్రీడాకారులను ప్రోత్సహించడంపై దృష్టి సారిస్తోంది అని అన్నారు. గ్రామీణ స్థాయిలో ఇలాంటి క్రీడా పోటీలు నిర్వహించడం పోటీల నిర్వహణకు కృషి చేసిన నిర్వాహకులను అభినందించారు.

ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా బిజెపి అధ్యక్షులు పంతంగి రాజ్ భూపాల్ గౌడ్, జిల్లా స్థానిక సంస్థల ఎన్నికల కన్వీనర్, మహేశ్వరం నియోజకవర్గ బిజెపి ఇంచార్జ్ అందెల శ్రీరాములు, జాతీయ కిసాన్ మోర్చా సభ్యులు పాపయ్య గౌడ్, అసెంబ్లీ కన్వీనర్ దేవేందర్ రెడ్డి, మండల అధ్యక్షులు యాదిష్, మాజీ ఎంపీపీ కుండె వెంకటేష్, గ్రామ సర్పంచ్ జగ్గిరెడ్డి, టోర్నమెంట్ ఫౌండర్ విష్ణువర్ధన్, జిల్లా కార్యదర్శి యాదయ్య గౌడ్, సీనియర్ నాయకులు శ్రీధర్ రెడ్డి, గిరిజన మోర్చా నాయకులు దేశ్యా నాయక్, మండల ప్రధాన కార్యదర్శులు వనంపల్లి శ్రవణ్, ఉపేందర్, మండల ప్రజా ప్రతినిధులు మరియు వివిధ గ్రామస్తులు పెద్ద సంఖ్యలు పాల్గొన్నారు.

# నిరుపేద ఇళ్లను బ్లాక్‌లిస్ట్ చేర్చడంపై బిఆర్ఎస్ నిరసన

**మోత్కూరు,జనవరి 13 (వార్త వేదిక సూర్య):** మోత్కూరు మున్సిపల్ పరిధిలోని ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం నిరుపేద 645 ఇళ్లను బ్లాక్‌లిస్ట్‌లో చేర్చారని, ఈ బ్లాక్ లిస్ట్ లో నుంచి తక్షణమే తొలగించాలని డిమాండ్ చేస్తూ మంగళవారం నాడు తహశీల్దార్ కార్యాలయం ముందు బిఆర్ఎస్ నాయకులు ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా పలువురు బి. ఆర్.ఎస్. నాయకులు మాట్లాడుతూ మోత్కూరు మున్సిపాలిటీలో నిరుపేద ఇళ్లను ప్రభుత్వ భూములుగా గుర్తించి బ్లాక్‌లిస్ట్‌లో చేర్చడంపై ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. ఈ నిర్ణయం వల్ల పట్టణంలో ఆయా ఇళ్ల క్రయవిక్రయాలు పూర్తిగా నిలిచిపోయి ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గత 60--70 ఏళ్లుగా నివాసంగా ఉంటూ, చట్టబద్ధంగా ఇళ్లు ఏర్పాటు చేసుకున్న వాటిని కూడా ప్రభుత్వ భూములుగా గుర్తించడం ఇదేం పద్ధతి ప్రశ్నించారు. ప్రొవిజన్ లిస్ట్‌లో చేర్చడం వల్ల అత్యవసర సమయాలల్లో ఇళ్లు అమ్ముకునే అవకాశం లేక ప్రజలు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. అంతేకాకుండా కొన్ని వ్యవసాయ భూములను కూడా ప్రభుత్వ భూములుగా చూపించడం వెనుక ప్రభుత్వ ఉద్దేశాలు అనుమానాస్పదంగా ఉన్నాయని ఆరోపించారు. ఈ చర్య కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగానే చేపట్టిందని వారు ఆరోపించారు. పట్టణ ప్రజల భవిష్యత్ తో ముడిపడి ఉన్న ఈ అంశంపై ప్రభుత్వం వెంటనే స్పష్టత ఇవ్వాలని, అన్యాయంగా బ్లాక్‌లిస్ట్‌లో చేర్చిన ఇళ్లను తొలగించాలని వారు డిమాండ్ చేశారు.

ఇప్పటికైనా అధికారులు ప్రజాప్రతినిధులు వెంటనే స్పందించి బాధితులకు న్యాయం చేయాలని నేను యెడల ఆందోళన కార్యక్రమాలు తీవతరం చేస్తామని హెచ్చరించారు. అనంతరం తహశీల్దార్ జ్యోతి కి వినతి పత్రాన్ని అందజేయగా ఆమె



సానుకూలంగా స్పందించి బ్లాక్ లిస్టులో ఎక్కడైనా పొరపాటు జరిగితే దరఖాస్తులు చేసుకోసుకుంటే ,వాటిని పరిశీలించి తగు. న్యాయం చేస్తామని హామీ ఇచ్చినట్లు బి.ఆర్.ఎస్ నేతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బి.ఆర్.ఎస్. మండల, పట్టణ అధ్యక్షులు జంగ శ్రీను, పొన్నెబోయిన రమేష్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్లు చిప్పలపల్లి మహేందర్ నాథ్, కొనతం యాకూబ్ రెడ్డి , దాసరి తిరుమలేష్, మర్రి అనిల్, గజ్జి మల్లేష్, బయ్యని నీ పిచ్చయ్య, పురుగుల మల్లయ్య, మంచే గోవర్ధన్, కోక బిక్షం, చుక్క వెంకన్న, దాసరి నరేష్, చేతరాశి వెంకన్న, అన్నందాసు విద్యాసాగర్, గుంటి దేవా,భాష బోయినబిక్షం మొరిగాల రాజు, అన్నందాసు మత్స్యగిరి, బందెల శ్రీను , కొమ్ము సైదులు,సూధగాని వెంకన్న, చుక్క అశోక్, మొరిగాల రాజయ్య, దాసరి కనకయ్య, కందుకూరి సురేందర్, కూరెళ్ల సైదులు సోషల్ మీడియా మండల కన్వీనర్ పొన్నెబోయిన మత్స్యగిరి తదితరులు పాల్గొన్నారు.

# 18న ఖమ్మంలో జరిగే సిపిఐ శత జయంతి ఉత్సవాలను విజయవంతం చేయాలి

### సిపిఐ మండల కార్యదర్శి అన్నెపు వెంకట్

**మోత్కూరు: జనవరి 13 ( వార్తా వేదిక సూర్య)** భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) శత జయంతి పురస్కరించుకొని ఈనెల 18న సిపిఐ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో ఖమ్మంలో నిర్వహించే భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని సిపిఐ మండల కార్యదర్శి అన్నెపు వెంకట్ పిలుపునిచ్చారు. మంగళవారం నాడు ఈ మేరకు శత జయంతి పురస్కరించుకొని సిపిఐ ఆధ్వర్యంలో రూపొందించిన వాల్ పోస్టర్ లను. స్థానిక పాత బస్టాండ్ వద్ద విడుదల చేశారు. ఈ సందర్భంగా వెంకట్ మాట్లాడుతూ దున్నేవాడికే భూమి కావాలని, నాడు నిజాం పరిపాలనలో పేద ప్రజలు వేధిస్తున్న పెత్తందారులకు భూస్వాములకు వ్యతిరేకంగా సిపిఐ పార్టీ పేదల పక్షాన అండగా



నిలబడిందన్నారు. తెలంగాణ సాయుధ పోరాటంలో బడుగు బల హీన వర్గాల పక్షాన కోసం నిరంతరం శ్రమించిందని తెలిపారు.. 1925 డిసెంబర్ 26న ఆవిర్భించిన సిపిఐ భారత్ గడ్డపై నేటికీ 100 సజీవంలో నిలబడిందని, నిరంతరం పేదల కోసం దేశంలో కొట్లాడుతున్న పార్టీ అంటే సిపిఐ నేనని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గీత పనివారాల సంఘం జిల్లా అధ్యక్షులు చాపల అంజయ్య, సిపిఐ మండల సహాయ కార్యదర్శి పులకరపు మల్లేశం, పట్టణ కార్యదర్శి బోయిని ఉప్పలయ్య, సహాయ కార్యదర్శి గొలుసుల యాదగిరి చేనేత సంఘం జిల్లా నాయకులు పోచం కన్నయ్య, బీసీ హక్కుల సాధన సమితి మండల అధ్యక్షులు పెండెం వెంకటేశ్వర్లు, స్థానిక నాయకులు తాడూరి లక్ష్మీ నర్సయ్య, ఎండి అబ్బాస్ అలీ, ఎడ్ల ఆనంద్, గంగాదేవి చంద్రయ్య, బోయిని గణేష్ మర్రి ప్రశాంత్, కాశమేని చంద్రయ్య, ఆలకుంట్ల వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.







# మోత్కూరులో ముగ్గులు వ్యాసరచన పోటీలు

**మోత్కూరు, జనవరి 13 (వార్త వేదిక సూర్య):** సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని స్థానిక ప్రజాభారతి సాహితీ సంస్థ, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ మోత్కూరు మండల శాఖ సంయుక్త నిర్వహణలో మంగళవారం మండల కేంద్రంలోని మినీ స్టేడియం అటస్థలంలో నిర్వహించిన ముగ్గుల పోటీలు ఘనంగా ముగిశాయి. ఈ కార్యక్రమానికి ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా చైర్మన్ డాక్టర్ జి లక్ష్మీ నర్సింహారెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ సంక్రాంతి సంస్కృతి సంప్రదాయాలను ప్రతి ఒక్కరూ గౌరవించాలన్నారు.. ముగ్గుల పోటీలలో మహిళలు ఎంతో ఉత్సాహంగా పాల్గొని తమ సృజనాత్మకతను ఆవిష్కరించారని అభినందించారు. తమ ముగ్గులల్లో దేశభక్తి రైతు గొప్పదనం నైతిక విలువలు పెంపొందించే రకరకాల ముగ్గులతో తమ భావాలను అద్భుతంగా వెల్లడించారని పేర్కొన్నారు.

వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ నూనెముంతల విమలావెంకటేశ్వర్లు గౌడ్ మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో ముందంజలో ఉండటంతో పాటు ,సామాజిక చైతన్యం కలిగి ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమానికి ప్రజా భారతి సాహితి సంస్థ అధ్యక్షులు బోళ్ళ హనుమంత్ అధ్యక్షతన వహించారు. ఈ కార్యక్రమంలో ప్రజాభారతి సాహితి సంస్థ ప్రధాన కార్యదర్శి బయ్యని వెంకటేశ్వర్లు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ మోత్కూరు మండల శాఖ అధ్యక్షుడు ఓ సత్యానాథ్ స్థానిక సీఐ వెంకటేశ్వర్లు పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు గుండగోని రామచంద్రు గౌడ్ జిల్లా నాయకులు అవిశెట్టి అవిలిమల్లు ప్రజాభారతి సాహితీ సంస్థ పూర్వ అధ్యక్షులు దేవినేని అరవిందరాయుడు సభ్యులు గుమిడెల్లి వెంకన్న గాదే వెంకటేశ్వర్లు ,వారాల యాదగిరి ఇ.రాంప్రసాద్, మర్రి జయశ్రీ , తౌర్ర ఉప్పలయ్య ,దర్శనం వెంకన్న, బయ్యని రాజు, మోత్కూరు సుజాత పట్టణ కాంగ్రెస్ మహిళ అధ్యక్షురాలు అన్నెపు పద్మ, మాజీ ఎంపీటీసీ సభ్యులు కురిమిళ్ళ ప్రమీల ,ముద్దం జయశ్రీ తదితరులు పాల్గొన్నారు.

**బహుమతుల ప్రధానం.... .**

ముగ్గుల పోటీల్లో ప్రతిభ కనబరిచిన మహిళలకు స్థానిక వ్యాపార వేత్త పల్లెర్ల వెంకన్న, కళ్యాణిల సౌజన్యంతో నగదు పురస్కారాలు అందించారు. ప్రథమ బహుమతిగా ఐదు వేల రూపాయలను ముగ్గురు ద్వితీయ బహుమతి 3500 రూపాయలను ముగ్గురు తృతీయ బహుమతిగా 2500 చతుర్ద బహుమతి 1500 ముగ్గురు ఐదవ బహుమతిగా వెయ్యి రూపాయల నగదును ముగ్గురికి అందించారు. ప్రోత్సాహక బహుమతులుగా స్థానిక కళ్యాణ లక్ష్మి షాపింగ్ మాల్ యజమాని అల్లాడి సోమేశ్వర్ సౌజన్యంతో 25 మందికి మేమెంటో చీరలు అందజేశారు. ఈ సందర్భంగా వ్యాసరచన, పాటల పోటీలను కూడా నిర్వహించి విజేతలకు నగదు పురస్కారాలను అందించినట్లు ప్రజాభారతి సాహితి సంస్థ అధ్యక్షులు హనుమంత్ తెలిపారు.






# గ్రామపంచాయతీ రికార్డులను తనిఖీ చేసిన ఎంపిఓ.

**మోత్కూరు, జనవరి13(వార్త వేదిక సూర్య):** మండలంలోని పనకబండ గ్రామ పంచాయతీని మండల పంచాయతీరాజ్ ఆఫీసర్ (ఎంపీ ఓ) పైళ్ల జనార్దన్ రెడ్డి మంగళవారం నాడు ఆకస్మికంగా సందర్శించి, పంచాయతీ రికార్డులను పరిశీలించారు. అనంతరం శానిటేషన్ నర్సరీని. తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నర్సరీలో వివిధ రకాల మొక్కల పెంపకం పెంచాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ లోతుకుంట రేణుక అనిల్ పాల్గొన్నారు.

# బ్లాక్ లిస్టులో చేర్చిన నిరుపేద ఇళ్లను జాబితా నుంచి తొలగించాలి

**మోత్కూరు, జనవరి 13 (వార్త వేదిక సూర్య):**



మోత్కూరు మున్సిపల్ పరిధిలోని సుమారు 70 ఏళ్ల నుంచి నివసిస్తున్న ఇందిరానగర్, వడ్డెర కాలనీ, జామచెట్లబావి, కొండాపురం గ్రామాలకు సంబంధించి 645 నిరుపేద ఇండ్లను రాష్ట్ర ప్రభుత్వం బ్లాక్ లిస్ట్ లో పెట్టిందని భాజపా పట్టణ ఉపాధ్యక్షులు కందుకూరి ప్రకాష్ అన్నారు. మంగళవారం నాడు స్థానికంగా విలేకరులతో మాట్లాడుతూ సుమారు ఏడు దశాబ్దాలుగా పైగా నివసిస్తున్న నిరుపేద ఇండ్లను ఈ నిర్మాణాలను ప్రభుత్వ భూమి అంటూ బ్లాక్ లిస్టులో పెట్టడం సరైంది కాదన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం బ్లాక్ లిస్ట్ లో పెట్టిన 645 ఇండ్లను వెంటనే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు.


# పతంగులతో మెరిసిన పెద్దమ్మ తల్లి



**మోత్కూరు, జనవరి 13 (వార్త వేదిక సూర్య):** మోత్కూరు మున్సిపల్ చెందిన అర్చకుడు పారునంది లక్ష్మణా మూర్తి మంగళవారం పతంగులతో పెద్దమ్మతల్లి దేవత ను ఛాయా చిత్రం రూపొందించారు. ఈ చిత్రాన్ని చూసిన భక్తులు అర్చకునిపై ప్రశంసలు కురిపిస్తున్నారు.

# 12వార్డులకు 26 పోలింగ్ కేంద్రాలు

**మోత్కూరు, జనవరి 13 (వార్త వేదిక సూర్య):** మోత్కూరు మున్సిపల్ కేంద్రంలో. అన్న 12 వార్డులకు 26 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు మున్సిపల్



కమీషనర్ కే.సతీష్ కుమార్ తెలిపారు. మంగళవారం నాడు ఈ మేరకు పూరపాలక సంఘ కార్యాలయం నోటీసుబోర్డుపై డ్రాఫ్ట్ పోలింగ్ స్టేషన్ల జాబితాను ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు భద్రత నిబంధనలు ప్రతి ఒక్కరూ పాటించాలి

### ఎస్ .హెచ్..ఓ వెంకటేశ్వర్లు. .

**మోత్కూరు, జనవరి 13 (వార్త వేదిక సూర్య):** రోడ్డు భద్రత నిబంధనలు ప్రతి ఒక్కరూ పాటించాలని మోత్కూరు ఎస్.హెచ్.ఓ సి.వెంకటేశ్వర్లు అన్నారు. మంగళ వారం నాడు స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఆటో డ్రైవర్లు, గ్రామస్తులతో ఎస్.హెచ్ ఓ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ




రోడ్డుపై వాహనాలు నడిపేటప్పుడు ద్విచక్ర వాహనాల దారులు హెల్మెట్ , ఆటో డ్రైవర్లు సీటు బెల్ట్ ధరించాలన్నారు. మద్యం సేవించి అతి వేగతో వాహనాలు నడపకూడదన్నారు. అనంతరం నిర్వహించిన పరస్పర చర్చా వేదిక కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలు ఆటో డ్రైవర్లు అడిగిన ప్రశ్నలకు పోలీసులు సమాధానం ఇచ్చి సురక్షిత డ్రైవింగ్ పద్ధతులు రామాంజనేయులు వెంటనే తీసుకోవాల్సిన చర్యలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY








## తెలంగాణ ఉద్యమ కళాకారుల సారధిలో
# ఉద్యోగాలకై పోరు దీక్ష

**వలిగొండ జనవరి 13 (వార్తా వేదిక సూర్య)**

తెలంగాణ ఉద్యమ కళాకారుల సంఘం రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు హైదరాబాదు లోని ఇందిరాపార్క్ ధర్నా చౌక్ వద్ద నిర్వహించనున్న తెలంగాణ సాంస్కృతిక సారధిలో ఉద్యోగాల కోసమై సాగుతున్న పోరుదీక్షను విజయవంతం చేయాలని కోరుతూ యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రంలోనీ అంబేద్కర్ చౌరస్తాలో పోస్టర్ ఆవిష్కరణ చేశారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో గోసిగట్టి గొంగడేసి డప్పు కొట్టి పాట పాడి రాష్ట్రాన్ని సాధించినటువంటి ఉద్యమ నిరుద్యోగ కళాకారులకు సాంస్కృతిక సారధిలో వెంటనే ఉద్యోగాలు కల్పించాలని కోరుతూ చేపట్టే ఈ ధర్నాకు కళాకారులు పెద్ద ఎత్తున తరలిరావాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు, మీసాల గణేష్ ,ఉపాధ్యక్షులు వేముల హరికృష్ణ, గౌరవాధ్యక్షులు మల్లం వెంకటేశం,పోలేపల్లి నరసింహ, పిట్టల శ్రీనివాస్ ,సురుపంగ గణేష్ ,మార్గం సత్తయ్య , కూచి మల్ల కుమార్, బీసీ సంఘం అధ్యక్షులు సాయిని యాదగిరి , తదితరులు పాల్గొన్నారు.

## మండల స్థాయి వాలీబాల్ పోటీల విజేత
# ముత్తిరెడ్డిగూడెం (వాల్లి స్ట్రైకర్స్) టీం

**మెమొంటో, నగదు బహుమతి అందజేసిన గ్రామ సర్పంచ్ బుడిగే బాలరాజు**

**ద్వితీయ స్థానముత్తిరెడ్డిగుడెం (డేవిడ్ మిల్లర్),తృతీయ స్థానం చాడ గ్రామ జట్టు**

**మోటకొండూరు/వార్త వేధిక సూర్య:**

క్రీడలు యువతకి మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని ముత్తిరెడ్డిగూడెం సర్పంచ్ బుడిగే బాలరాజు గౌడ్ అన్నారు. మోటకొండూరు మండలం ముత్తిరెడ్డిగూడెం గ్రామంలో నిర్వహించిన ఆత్మకూరు, మోటకొండూరు మండల స్థాయి వాలి బాల్ పోటీల్లో ప్రథమ స్థానం సాధించిన ముత్తిరెడ్డిగూడెం (వాల్లి స్ట్రైకర్స్) జట్టుకు షీల్డ్ మెమొంటో పదివేల పదహారు నగదు బహుమతి తోపాటు క్రీడాకారులందరికి



అందజేసి అభినందించారు. అనంతరం ద్వితీయ స్థానం సాధించిన ముత్తిరెడ్డిగుడెం (డేవిడ్ మిల్లర్) జట్టు కి,తృతీయ స్థానం సాధించిన చాడ గ్రామ జట్టు కి కూడా నగదు బహుమతి, మెమొంటో షీల్డ్ అందజేసి అభినందించారు.ఈ కార్యక్రంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గంగాపురం మల్లేష్, చాడ సర్పంచ్ ఆకుల శ్రీను, ముత్తిరెడ్డిగూడెం ఉప సర్పంచ్ మంచాల వెంకన్న, వార్డు సభ్యులు రంజిత్, నిర్మల,దేవరాజు మల్లమ్మ, ఆర్గనైజర్ పన్నీరు భరత్,గ్రామ పెద్దలు చాడ శశిధర్ రెడ్డి, జొరుక యెల్లేష్,గుర్రాల రామకృష్ణ,గుర్రాల రవి, మర్రిపల్లి శ్రీను, క్రీడాకారులు గుర్రాల రామక్రిష్ణ (కిట్టు),గుర్రాల బన్నీ,గుర్రాల ఈశ్వర్, వంశి, మీట్టు,సాయి కిరణ్, ఉదయ్, వంశి, శ్రీధర్, బబ్లూ, తదితరులు పాల్గొన్నారు.

## మొయినాబాద్ ఉపసర్పంచ్‌ల ఫోరం
# నూతన కార్యవర్గం ఎన్నిక

**- అధ్యక్షులుగా అవిశిపేట ఆంజనేయులు గౌడ్**

**- ఉపాధ్యక్షులుగా టీ జితేందర్ రెడ్డి**

**మొయినాబాద్, జనవరి 13 (వార్త వేదిక సూర్య):** మండల ఉపసర్పంచ్‌ల ఫోరం నూతన కార్యవర్గాన్ని మంగళవారం నిర్వహించిన సమావేశంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గ్రామ పంచాయతీల అభివృద్ధిలో ఆయా గ్రామాల ఉప సర్పంచ్ ల పాత్ర కీలకంగా మారనుందని, అందుకు తగ్గ కార్యాచరణతో రూపొందించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. మొయినాబాద్ మండల ఉప సర్పంచ్‌ల ఫోరం ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు అధ్యక్షులు అవిశిపేట ఆంజనేయులు గౌడ్, ఉపాధ్యక్షులు టీ జితేందర్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. ఫోరం ప్రధాన కార్యదర్శిగా ఆలూరి రవీందర్, కార్య



దర్శులుగా గోటూరి అనిత, ఆలూరి శ్రీనివాస్, కోశాధికారిగా మేన్ రెడ్డి ఎన్నిక య్యారు. కార్యవర్గ సభ్యులుగా సోమ నరేష్ యాదవ్, కుమ్మరి రాజు, సలహాదారుగా గౌండ్ల నిరంజన్ గౌడ్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.

## చైనా మాంజా అమ్ముతున్న వ్యక్తిపై కేసు నమోదు

**వలిగొండ, జనవరి 13 (వార్తా వేదిక సూర్య):** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని గోకారం గ్రామంలో గల కిరాణా దుకాణం పై పోలీసులు దాడులు నిర్వహించి చైనా మంజా అమ్ముతున్న వ్యక్తిపై మంగళవారం కేసు నమోదు చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం గోకారం గ్రామానికి చెందిన వాసం నారాయణ తండ్రి యాదగిరి తన కిరాణ దుకాణములో లైసెన్స్ లేకుండా, ప్రభుత్వం నిషేధించిన చైనీస్ మాంజా ను అక్రమంగా విక్రయిస్తున్నాడని, ఐదు కట్టల చైనీస్ మాజాను స్వాధీనం చేసుకుని, కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు వలిగొండ ఎస్సై యుగేందర్ గౌడ్ తెలిపారు.

# పలు కాలనీవాసుల సమస్యలపై సమావేశం

**వీధి కుక్కల నియంత్రణకు వెంటనే చర్యలు తీసుకోవాలి : ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి**

**ఎల్ బి నగర్, జనవరి 13(వార్త వేదిక సూర్య):**

మాన్సూరాబాద్ డివిజన్ పరిధిలోని సహారా ఎస్టేట్స్ కాలనీ, వీరన్నగుట్ట కాలనీవాసుల కోరిక మేరకు అట్టి అసోసియేషన్ మరియు బస్తి నందు జరిగిన సమావేశంలో ఎల్ బి నగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా గతంలో ఈ సహారా ఎస్టేట్స్, వీరన్నగుట్ట నందు కొన్ని రోజుల క్రితం కుక్కలు మహిళలు, చిన్నారుల కరచిన నేపథ్యంలో దానికి సంబంధించిన వెటర్నటి అధికారులను ఆ సమావేశానికి పిలవడం జరిగింది. సుధీర్ రెడ్డి మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితుల్లో వెటర్నరీ అధికారులను ఉద్దేశించి మాట్లాడుతూ రాబోయే పదిహేను రోజుల్లో సహారా మరియు వీరన్నగుట్ట పరిసర ప్రాంతాల్లో రోడ్డు మీద తిరిగే విధి కుక్కలను పట్టుకొని పిల్లలు పుట్టకుండా ఆపరేషన్ చేయాలని ఆదేశించారు. అలాగే జంతు ప్రేమికులకు కూడా ఒక విజ్ఞప్తి చేశారు. ఇంట్లో మిగిలిన తినుబండారాలు, అన్నం తదితర వస్తువులు తమ, తమ కాలనీల నందు ఎక్కడపడితే అక్కడ పడేయకుండా ఒక నిర్దిష్టమైన స్థలం ఎంపిక చేసుకొవలని అన్నారు. లేదా చెత్త బండి వారికి వేయాలని కోరారు. ప్రస్తుతం ఫతుళ్ళగూడ జంతు కేంద్రం నందు దాదాపు 650 కుక్కలకు ప్రతిరోజు భోజనం పెడుతూ సంరక్షణ చేయడం జరుగుతుందని అన్నారు. అలాగే ఆపరేషన్ చేసిన కుక్కలను దూర అడవుల్లో వదలాలని అధికారులను కోరడం జరిగింది. అనంతరం ఎల్.బి.నగర్ వెటర్నరీ



డిప్యూటీ డైరెక్టర్ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ జంతు సంరక్షణ చట్టం ప్రకారం ఎక్కడ కుక్కలను పట్టుకుంటామో మళ్ళీ తిరిగి ఆపరేషన్ చేసి అక్కడే వదలాలని చట్టం ఉందని అన్నారు. దూర ప్రాంతాల్లో వదిలే హక్కు లేదని అన్నారు. అలాగే వెటర్నరీ సిబ్బందిని పెంచి కుక్కలను పట్టుకొని వాటికి రేబిస్ రాకుండా ఇంజెక్షన్ చేస్తామని తెలిపారు. అలాగే రాబోయే రోజుల్లో కుక్కకాటు బారిన ఏ ఒక్కరు పడకుండా తగు జాగ్రత్తలు తీసుకుంటామని అధికారులు తెలిపారు. దానికి కాలనీవాసులు సంతోషం వ్యక్తం



చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ కొప్పుల విఠల్ రెడ్డి,హయత్ నగర్ డివిజన్ భారస పార్టీ అధ్యక్షులు శ్రీధర్ గౌడ్, సీనియర్ మహిళా నాయకురాలు సింగిరెడ్డి మల్లీశ్వరి రెడ్డి, కోసనం ధనలక్ష్మి,యువ నాయకులు జక్కిడి రఘువీర్ రెడ్డి, రుద్ర యాదగిరి, విజయ్ భాస్కర్ రెడ్డి, చంద్రారెడ్డి, అనిల్ కుమార్, కెకెఎల్ గౌడ్, వెంకన్న, పొరంద నర్సింగ్, సురేష్ కాలనీవాసులు జానీ, ప్రభాకర్, ఓబి సింగ్, నాగభూషణం, సుదర్శన్ రెడ్డి, నర్సింహాయాదవ్, శ్రీనివాస్, ఎల్లస్వామి, రవి, కృష్ణ, సత్తయ్య, వెంకట్ రావు మరియు పలు సర్కిల్ల వెటర్నరీ అధికారులు రవిచంద్ర, యాదగిరి, అగ్నివేశ్ మరియు చుట్టుపక్కల కాలనీ సంక్షేమ సంఘ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## బహుజనుల ఆత్మగౌరవ బహిరంగ సభను
# విజయవంతం చేయాలి

**- జిల్లా ఇన్చార్జి పల్లాటి రాములు**

**ఎల్ బి నగర్,జనవరి 13(వార్త వేదిక సూర్య):**

భావి భారత ప్రధాని, ఉత్తర ప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వర్యులు, బడుగు బలహీన వర్గాల దిక్సూచి కుమారి మాయావతి గారి 70 వ జన్మదినాన్ని పురస్కరించుకొని, తెలంగాణ రాష్ట్రంలో బహుజనుల ఆత్మగౌరవ సభ ఈ నెల 15వ తేదిన జరిగే భారీ బహిరంగ సభను విజయవంతం చెయ్యాలని మంగళవారం ఎల్బీనగర్ బీఎస్పీ కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో జిల్లా ఇన్చార్జి పల్లాటి రాములు గారు మాట్లాడుతూ రంగారెడ్డి జిల్లా, షాద్ నగర్ వేదిక గా 15వ తేది నాడు జరిగే బహిరంగ సభ తెలంగాణ ప్రభుత్వానికి కనువిప్పు కలిగేలా జనసమీకరణ భారీగా జరగాలని ప్రతీ నాయకుడు జనసమీకరణ చేసి సభను జయప్రదం చెయ్యాలి అని వారన్నారు. ఈ కార్యక్రమం లో రంగారెడ్డి జిల్లా ఇన్చార్జి బండారు రవి కుమార్ ముదిరాజ్, జిల్లా జనరల్ సెక్రటరీ నితిన్ కిషోర్, జిల్లా కార్యదర్శి గ్యార మల్లేష్, జిల్లా మహిళ కన్వినర్ కంబాలపల్లి శాంత, జిల్లా సోషల్ మీడియా కన్వినర్ యంజాల ప్రహ్లాద్ బీఎస్పీ ఎల్బీనగర్ ఇన్చార్జులు మంత్రి జగన్, సాయిరాం కృష్ణ ముదిరాజ్, అధ్యక్షులు వి సంపత్, సెక్రటరీ కుమార్, ఇబ్రహీంపట్నం నియోజకవర్గ ఇంచార్జ్ లు కృష్ణ ప్రసాద్,




మహేందర్, అధ్యక్షులు గుండె శ్రీనివాస్, బి వి ఎఫ్ కన్వినర్ అజయ్ కుమార్, మహేశ్వరం నియోజకవర్గ ఇంచార్జ్ కేతావత్ బహుగుణ నాయక్, అధ్యక్షులు లట్వి రాజు, ప్రధాన కార్యదర్శి సురేందర్, సీనియర్ నాయకులు చిత్రం కృష్ణ అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# వలిగొండలో రిజిస్ట్రేషన్ చలాన్ల కుంభకోణం

**వలిగొండ :జనవరి 13 (వార్తా వేదిక సూర్య):**

వలిగొండ మండల తాహసిల్దార్ జి దశరథ మంగళవారం యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ కార్యాలయం నుండి వచ్చిన ఆదేశాలను వలిగొండ మండలానికి సంబంధించిన భూభారతి రిజిస్ట్రేషన్ లావాదేవీలలో చెల్లించాల్సిన స్టాంప్ డ్యూటీ లోటు కేసులను తనిఖీ చేయాల్సిందిగా వలిగొండ ఎస్సై వి యుగేందర్ గౌడ్ కు పిటిషన్ ను అందించారు. కలెక్టర్ కార్యాలయం నుండి అందిన జాబితాను పరిశీలించగా మొత్తం 41 రిజిస్ట్రేషన్ లావాదేవీలలో సంబంధిత వ్యక్తులు వాస్తవంగా చెల్లించాల్సిన స్టాంప్ డ్యూటీ మరియు ఇతర రిజిస్ట్రేషన్ చార్జీల కంటే తక్కువ మొత్తాన్ని చెల్లించినట్లు గుర్తించబడిందని రిజిస్ట్రేషన్ రికార్డుల ప్రకారం లావాదేవి సంఖ్య, తేదీ, చెల్లించాల్సిన మొత్తం ,చెల్లించిన మొత్తం మరియు మిగిలిన బకాయి మొత్తం వివరాలు ఫిర్యాదుకు జతచేసిన స్టేట్మెంట్లో స్పష్టంగా చూపబడ్డాయి. స్టాంప్ డ్యూటీ మరియు ఇతర చార్జీలలో మొత్తం లోటు రూ. 15,584,72/- ఆన్లైన్ రిజిస్ట్రేషన్ లావాదేవీలు దురుద్దేశంతో రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్లు చెల్లించాల్సిన సరైన మొత్తాన్ని చూపిస్తూ సాంకేతికంగా సాఫ్ట్వేర్ను మానిప్యులేట్ చేసి ఆన్లైన్లో తక్కువ మొత్తాన్ని మాత్రమే చెల్లించి, ప్రభుత్వ ఖజానాకు నష్టం కల్పించినట్లు ఆరోపణ. రాష్ట్ర ఆదాయానికి నష్టం కలిగించిన



నిందితులను శిక్షించేందుకు తగిన న్యాయ చర్యలు తీసుకోవాలని తాహసిల్దార్ కోరారు. తహసిల్దార్ ఇచ్చిన ఫిర్యాదు విషయాల ఆధారంగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టామని వలిగొండ ఎస్సై వి యుగంధర్ తెలిపారు.



# గ్రామాల అభివృద్ధిలో పంచాయతీ కార్యదర్శులదే కీలక పాత్ర: ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

**21 గ్రామ పంచాయతీల కార్యదర్శులతో ఎమ్మెల్యే సమీక్షా సమావేశం**

**మైలర్‌దేవ్‌పల్లి జనవరి 13 ( వార్త వేదిక సూర్య):**

గామాల సమగ్ర అభివృద్ధి, ప్రజలకు మెరుగైన సేవల అందజేతలో పంచాయతీ కార్యదర్శుల పాత్ర అత్యంత కీలకమని రాజేంద్రనగర్ శాసనసభ్యులు ప్రకాష్ గౌడ్ అన్నారు. మంగళవారం రాజేంద్రనగర్‌లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శంషాబాద్ మండలానికి చెందిన 21 గ్రామ పంచాయతీల కార్యదర్శులతో ఆయన ప్రత్యేక సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, కార్యదర్శులు అంకితభావంతో విధులు నిర్వహిస్తూ ప్రతిరోజూ గ్రామాల్లో పర్యటించాలని, ప్రజల సమస్యలను క్షేత్ర స్థాయిలో తెలుసుకుని వెంటనే పరిష్కరించాలని ఎమ్మెల్యే సూచించారు. గ్రామాల్లోని రహదారులు, డ్రైనేజీ వ్యవస్థ, వీధి దీపాల నిర్వహణను నిరంతరం పర్యవేక్షించాలని, ఎక్కడైనా లోపాలు తలెత్తితే తక్షణమే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అలాగే నర్సరీల నిర్వహణ, మొక్కల పెంపకం, భూగర్భ జలాల పెంపునకు దోహదపడే ఇంకుడు గుంతల (సోక్ పిట్స్) నిర్మాణంపై సమీక్షించి, వాటి పురోగతిని వేగవంతం చేయాలని సూచించారు..ప్రభుత్వ పథకాలు, సంక్షేమ కార్యక్రమాలు నేరుగా అర్హులైన లబ్ధిదారులకు చేరేలా చూడటంలో పంచాయతీ కార్యదర్శులు ప్రజలకు --



ప్రభుత్వానికి మధ్య వారధిగా పనిచేయాలని ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ తెలిపారు.


ఈ సమావేశంలో శంషాబాద్ ఎంపీడీవో ముని, ఎంపీవో రమేష్, వివిధ గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## సంక్రాంతి భారతీయ సంస్కృతికి, రైతు కష్టానికి నిలువెత్తు ప్రతీక

**- చేడం వెంకటరమణ గుప్త**

**మైలర్ దేవ్ పల్లి జనవరి 13 ( వార్త వేదిక సూర్య):**

భారతీయ సంస్కృతి, సంప్రదాయాల గొప్పతనాన్ని చాటే ముఖ్యమైన పండుగలలో సంక్రాంతి ఒకటని భారతీయ జనతా పార్టీ (బీజేపీ) రంగారెడ్డి జిల్లా ఐటీ సెల్ కన్వీనర్,.శ్రీ వాసవి ఆర్యవైశ్య పరస్పర సహాయ సహకార పొదుపు సంఘం - కాటేదాన్ శివరాంపల్లి వైస్ చైర్మెన్ చేడం వెంకటరమణ గుప్తా పేర్కొన్నారు.



రంగారెడ్డి జిల్లా ప్రజలకు భోగి, సంక్రాంతి, కనుమ పండుగల సందర్భంగా ఆయన హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేస్తూ ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, సంక్రాంతి పండుగ భారతీయ రైతాంగ జీవితానికి, వ్యవసాయ సంస్కృతికి అద్దం పడుతుందని తెలిపారు. భూమి, పంట, ప్రకృతి– ఈ మూడింటితో మనిషికి ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసే పండుగే సంక్రాంతి అని అన్నారు. భోగి పండుగ పాత అలవాట్లను విడిచి కొత్త ఆశలతో ముందుకు సాగేందుకు సంకేతమని, సంక్రాంతి పంటల పండుగగా రైతు కష్టానికి గౌరవం తెలిపే మహత్తర సందర్భమని, కనుమ పశుసంపదకు ప్రాధాన్యం ఇస్తూ గ్రామీణ జీవన సౌందర్యాన్ని చాటే పండుగగా నిలుస్తుందని వివరించారు. ఈ మూడు పండుగలు కలిసి భారతీయ సంస్కృతిలో సమగ్ర జీవన విధానాన్ని ప్రతిబింబిస్తాయని అన్నారు.

సంక్రాంతి పండుగ గ్రామీణ భారతానికి ప్రాణమని, వ్యవసాయంపై ఆధారపడిన కుటుంబాలకు ఇది ఆనందం, ఆశ, భరోసాను అందిస్తుందని చెప్పారు. రైతు పండించిన ప్రతి గింజ వెనుక ఉన్న శ్రమను గుర్తు చేసుకోవడమే ఈ పండుగ యొక్క అసలైన సారమని అన్నారు.ఈ పండుగలు ప్రతి ఇంట్లో సుఖ సంతోషాలు, ఆరోగ్యం, శాంతి, ఐశ్వర్యాన్ని నింపాలని ఆయన ఆకాంక్షించారు. రంగారెడ్డి జిల్లా ప్రజలందరూ కులమతాలకు అతీతంగా, పరస్పర స్నేహభావంతో, సోదరభావంతో భోగి, సంక్రాంతి, కనుమ పండుగలను ఆనందంగా, శాంతియుతంగా జరుపుకోవాలని కోరారు.సమాజంలో ఐక్యత, పరస్పర గౌరవం పెంపొందిం చడంలో పండుగల పాత్ర అపారమని పేర్కొన్న చేడం వెంకటరమణ గుప్తా, యువత భారతీయ సంప్రదాయాలను గౌరవిస్తూ వాటిని తరతరాలకు అందించాల్సిన బాధ్యత తీసుకోవాలని పిలుపునిచ్చారు. రైతన్నల కష్టానికి తగిన గౌరవం లభించినప్పుడే దేశం అభివృద్ధి పథంలో ముందుకు సాగుతుందని అన్నారు.


# పేదలకు వరం ముఖ్యమంత్రి సహాయ నిధి

**- ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్**

**రూ.7లక్షల విలువైన ఎల్ఓసి పత్రాలను లబ్ధిదారుడికి అందజేత**

**మైలర్ దేవ్ పల్లి జనవరి 13 (వార్త వేదిక సూర్య)**

ఆపదలో ఉన్న పేద ప్రజలకు ముఖ్యమంత్రి సహాయ నిధి (సి ఎం ఆర్ ఎఫ్) ఒక గొప్ప వరమని రాజేంద్రనగర్ శాసనసభ్యులు ప్రకాష్ గౌడ్ పేర్కొన్నారు. మంగళవారం ఆయన నివాసం వద్ద, కాటేడాన్ శాంతినగర్‌కు చెందిన లాల్ ముత్వద్ కుమారుడు సాకేత్ లాలు కు కోఠి ఇఎన్‌టీ ఆసుపత్రిలో అవసరమైన పరికరం అమర్చేందుకు



సీఎం రిలీఫ్ ఫండ్ కింద మంజూరైన రూ. 7 లక్షల విలువైన ఎల్ఓసి (లెటర్ ఆఫ్ క్రెడిట్) పత్రాలను ఎమ్మెల్యే స్వయంగా అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ, తీవ్రమైన అనారోగ్య సమస్యలతో బాధపడుతూ కార్పొరేట్ ఆసుపత్రుల్లో ఖరీదైన వైద్యం చేయించుకోలేని పేద ప్రజలకు ప్రభుత్వం ఈ ఆర్థిక సహాయాన్ని అందిస్తున్నట్లు తెలిపారు. నియోజకవర్గ ప్రజల ఆరోగ్యంపై తమకు ప్రత్యేక శ్రద్ధ ఉందని, అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాలు అందేలా కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఎమ్మెల్యే సిఫార్సుతో భారీ మొత్తంలో ఎల్ఓసి మంజూరు కావడంపై లబ్ధిదారుడు సాకేత్ లాలు కుటుంబ సభ్యులు హర్షం వ్యక్తం చేస్తూ, ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కార్యాలయ సిబ్బంది, స్థానిక నాయకులు మరియు లబ్ధిదారుడి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.




## దేవావత్ సీతారాం మృతి చాల బాధాకరం

### బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కేతావత్ భీల్యానాయక్

**దేవరకొండ జనవరి 13(వార్త వేదిక సూర్య):** గిరిజానగర్ తండా గ్రామం లోని ఎర్ర బిచ్యా తండా కి చెందిన బి ఆర్ ఎస్ నాయకులూ దేవావత్ నిరంజన్ గారి తండ్రి దేవావత్ సీతారాం మృతి చాల బాధాకరం అని బీ.ఆర్.ఎస్. రాష్ట్ర నాయకులూ కేతావత్ భీల్యానాయక్ అన్నారు సీతారాం మృత దేహానికి పూలమాల వేసి నివాళ్లర్పించారు వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు ఈ కార్యక్రమం లో కేతావత్ బి.ఆర్.ఎస్ హరిలాల్ నాయక్ , బి.ఆర్.ఎస్ గ్రామా శాఖ అధ్యక్షులు నేనావత్ కళ్యాణ్ నాయక్ , బి ఆర్ ఎస్ యువ నాయకుడు నేనావత్ నాగార్జుననాయక్ , వార్డ్ నేనావత్ రాజేశ్వరి - రమేష్ నాయక్ , రత్నావత్ నగేష్, రత్నావత్ సంజీవ, రత్నావత్ బాసు , రత్నావత్ రవి , రత్నావత్ బాలాజీ ,పాల్గొన్నారు రత్నావత్ శంకర్ ,రత్నావత్ రాము ,రత్నావత్ గోపి , రాజు , తదితరులు పాల్గొన్నారు.



## భూ నిర్వాసితుల అభ్యున్నతే ప్రభుత్వం లక్ష్యం

### - ఎమ్మెల్యే బాలు నాయక్

**దేవరకొండ జనవరి 13 (వార్త వేదిక సూర్య):**
దేవరకొండ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏ కె బి ఆర్ లిఫ్ట్ ఇరిగేషన్ పైపు లైన్ నిర్మాణంలో వ్యవసాయ భూములు కోల్పోయిన రైతులకు ప్రభుత్వం తరపున నష్టపరిహారం చెక్కులను ప్రజా ప్రతినిధులు, అధికారులతో కలిసి



పంపిణీ చేసిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ ప్రాజెక్టుల ద్వారా ప్రభావితమైన ప్ర జ ల హక్కులు, జీవన ఉపాధి ప్రభుత్వ బాధ్యత అని, భూ నిర్వాసితుల అభ్యున్నతే ప్రభుత్వ లక్ష్యం అని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ అన్నారు. భూ నిర్వాసితుల కష్టాలను పరిష్కరించడంలో ప్రభుత్వం కీలక భూమిక పోషిస్తుందన్నారు. ప్రభుత్వం తరపున అన్ని విధాలుగా సహాయ పడతామని హామీ ఇచ్చారు. ఏ కే బి ఆర్ ప్రాజెక్టు రిజర్వాయర్ ముంపు నిర్వాసితులు అధైర్యపడవద్దని, ప్రభుత్వం పరిహారం అందిస్తుందని తెలిపారు.

ఈ నష్టపరిహారం అక్కంపల్లి గ్రామానికి చెందిన 41 మంది రైతులు 4.13 గుంటలకు గాను 52,39,593/- రూపాయల విలువ గల చెక్కును స్వయంగా పంపిణీ చేయడం ఆనందంగా ఉంది అన్నారు. ఈ ప్రాజెక్టు ద్వారా 6691 ఎకరాలకు సాగునీరు అందిస్తాం అని అన్నారు

ఈ కార్యక్రమంలో ఆర్డీవో రమణా రెడ్డి, ఇరిగేషన్ శాఖ డి ఇ నాగయ్య,ఏ ఇ శిల్పా, నాయకులు తెర సత్యనారాయణ రెడ్డి,డాక్టర్ పాల్వాయి వెంకట్ రెడ్డి,సర్పంచులు శ్రీనివాస్ రెడ్డి,హరి కిషన్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలందరికీ సంక్రాంతి శుభాకాంక్షలు

### -బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు,మాజీ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్

**దేవరకొండ జనవరి 13(వార్త వేదిక సూర్య):**
రాష్ట్ర ప్రజలకు, నల్గొండ జిల్లా ప్రజలకు మరియు దేవరకొండ నియోజకవర్గ ప్రజలకు బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు,మాజీ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ప్రజల జీవితాల్లో మకర సంక్రాంతి పండుగ సుఖ సంతోషాలు నింపాలని కోరుకున్నారు. మకరరాశిలోకి సూర్యుడి ప్రవేశంతో ప్రారంభమయ్యే ఉత్తరా యణంపుణ్యకాలమన్నారు.ఈ సంక్రాంతి ప్రజల జీవితాల్లో ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలు,సుఖ సంతోషాలు నింపా



లని, నూతన వెలుగులు, సరి కొత్త విజయాలు కలగాలని, ఆకాంక్షించారు.ప్రజలు సిరి సంపదలతో, భోగ భాగ్యాలతో తులతూగాలన్నారు. సంక్రాంతి పండగను ప్రజలంతా ఆనందంగా జరుపుకోవాలన్నారు.

## ముగ్గుల పోటీల్లో గెలుపొందిన విజేతలకు బహుమతులు ప్రధానం

**గట్టుప్పల.జనవరి13.వార్త వేదిక సూర్య:** గట్టుప్పల మండల కేంద్రంలో 13వ వార్డులో స్థానిక వార్డు సభ్యులు పున్న రూప కిషోర్ ఆధ్వర్యంలో సంక్రాంతి పండగ సందర్భంగా నిర్వహించిన ముగ్గుల పోటీలో మహిళలు పాల్గొన్నారు. పోటీల్లో గెలిచిన వారికి మాజీ జడ్పీటిసి కర్నాటి వెంకటేశం బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమంలో బండారు.చంద్రయ్య , పున్న.కిషోర్ , చిలుకూరి.అంజయ్య , పున్న



ఆనంద్ , బావండ్ల శ్రీనివాస్ , నారని జగన్ , మాదగాని సందీప్,ఇడం వెంకటేశం, స్వామి నారాయణ,చేరుపల్లి నగేష్, నేలాంటి వెంకటేశం మల్లేశం,చిలువేరు రాజేష్ స్వామి,నర్సింహ్మా ,వీరేశం , అందే రాము,బాలకృష్ణ,తదితరులు పాల్గొన్నారు

### రాజేంద్రనగర్ డివిజన్‌లో బీజేపీ మహిళా మోర్చా ఆధ్వర్యంలో

# ఘనంగా సంక్రాంతి ముగ్గుల పోటీలు

**మైలర్ దేవ్ పల్లి జనవరి 13 ( వార్త వేదిక సూర్య)**
రాజేంద్రనగర్ డివిజన్ భారతీయ జనతా పార్టీ మహిళా మోర్చా ఆధ్వర్యంలో సంక్రాంతి పండుగను పురస్కరించుకుని మంగళవారం నిర్వహించిన ముగ్గుల పోటీలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమాన్ని డివిజన్ మహిళా మోర్చా అధ్యక్షురాలు గడిల పద్మావతి ఆధ్వర్యంలో నిర్వహించారు.

ఈ పోటీలకు ముఖ్య అతిథులుగా రాష్ట్ర మహిళా మోర్చా అధ్యక్షురాలు డాక్టర్ శిల్పా రెడ్డి, రామయ్య క్లినిక్ అధినేత డాక్టర్ అమరేందర్, గోల్కొండ గోషామహల్ జిల్లా ఇన్‌చార్జి వై. శ్రీధర్ హాజరై విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. ఉదయం 10 గంటల నుంచి దాదాపు 100 మంది మహిళలు, చిన్నారులు, విద్యార్థినిలు దేవాలయం ముందు రంగురంగుల ముగ్గులతో తమ ప్రతిభను ప్రదర్శించారు. గొబ్బెమ్మలు, చుక్కల ముగ్గులు, రథల ముగ్గులు, సంక్రాంతి పండుగ ప్రత్యేకతను ప్రతిబింబించే సాంప్రదాయ ముగ్గులు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. సంప్రదాయం, ధర్మం, సంస్కృతిని కాపాడే విధంగా ముగ్గులు వేయడం ద్వారా కార్యక్రమానికి ప్రత్యేక వైభవం వచ్చింది. పోటీలో



పాల్గొన్న ప్రతి మహిళకు కన్సోలేషన్ బహుమతులు అందజేశారు. అలాగే జీహెచ్ఎంసీ సిబ్బంది ఉదయం నుంచే పరిసరాలను శుభ్రపరచి, అనంతరం ముగ్గుల పోటీలో పాల్గొని ప్రశంసలు పొందారు. డాక్టర్ అమరేందర్ జడ్జిగా వ్యవహరించి టాప్ టెన్ విజేతలను ఎంపిక చేశారు. విజేతలు అనిత, పల్లవి, అమూల్య, సరిత, సునీత, సాయి చరిత, కవిత, ఇందిరా లావణ్య, శాలిని,కృష్ణ వేణి వీరికి డాక్టర్ శిల్పా రెడ్డి చేతుల మీదుగా బహుమతులు అందజేశారు.

ఈ కార్యక్రమం మహిళలలోని సృజనాత్మకతను వెలికి తీయడమే కాకుండా, మన సంస్కృతి సంప్రదాయాల పరిరక్షణకు దోహదపడిందని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో డివిజన్ బీజేపీ మాజీ అధ్యక్షులు జి. బాబురావు, రంగారెడ్డి జిల్లా మహిళా మోర్చా కార్యదర్శి వినిత రెడ్డి, ఎస్సీ మోర్చా జిల్లా కార్యవర్గ సభ్యుడు రవీందర్, బీసీ మోర్చా కార్యదర్శి అనురాధ, డివిజన్ బీజేపీ ఉపాధ్యక్షురాలు సరిత రెడ్డి, కార్యదర్శులు కవిత, అంబికా, పెంటయ్య, వై. హరగోపాల్, జ్యోతి, తృప్తి, సతీష్, దయాకర్, శ్రీకాంత్, బి. యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

### రవాణా రంగంపై సీఎం రేవంత్ రెడ్డి అనుచిత వ్యాఖ్యలు

# వెనక్కి తీసుకోవాలి: సీఐటీయూ నిరసన

**మైలర్‌దేవ్‌పల్లి జనవరి 13 ( వార్త వేదిక సూర్య):**
రవాణా రంగంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన అనుచిత వ్యాఖ్యలను వెంటనే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేస్తూ సీఐటీయూ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు.ఈ నిరసన కార్యక్రమం మంగళవారం రాజేంద్రనగర్ మండలం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ చౌరస్తా వద్ద జరిగింది. ఈ కార్యక్రమానికి ఆటో ట్రాన్స్‌పోర్ట్ వర్కర్స్ యూనియన్ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు సునిగంటి నరేష్ అధ్యక్షత వహించారు.నిరసనలో సీఐటీయూ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు జాజాల రుద్రకుమార్ పాల్గొని మాట్లాడుతూ, ఎన్నికల ముందు గత ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు చేసిన సీఎం రేవంత్ రెడ్డి, ఇప్పుడు అధికారంలోకి వచ్చిన తర్వాత రవాణా రంగ కార్మికులు, వాహనదారులు ఇబ్బంది పడేలా వ్యాఖ్యలు చేయడం బాధాకరమని అన్నారు.

సిగ్నల్ జంప్ చేసినా, లేదా ఇతర ట్రాఫిక్ ఉల్లంఘనలు జరిగినా వాహన యజమానికి తెలియకుండానే బ్యాంక్ ఖాతాల నుంచి నేరుగా డబ్బులు కట్టించే విధానంపై సీఎం సభాముఖంగా మాట్లాడటం సరైనది కాదని పేర్కొన్నారు. ఇప్పటికే ఉచిత బస్సు ప్రయాణం కారణంగా ఆటో, ట్రాన్స్‌పోర్ట్ కార్మికులు ఉపాధి



కోల్పోయి, వాహనాలు అమ్ముకునే స్థితికి చేరుకున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

ఎన్నికల మేనిఫెస్టోలో హామీ ఇచ్చిన ప్రతి కార్మికుడికి రూ.12,000 రుణభృతి ఇప్పటికీ అమలు చేయలేదని విమర్శించారు. ఈ నిర్ణయాలు రవాణా కార్మికులకే కాకుండా సాధారణ ప్రజలను కూడా తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తాయని హెచ్చరించారు. తెలంగాణ రాష్ట్రంలో రోడ్ల పరిస్థితి అధ్వానంగా ఉందని, సరైన సిగ్నల్ బోర్డులు, రోడ్ మార్కింగ్స్, స్పీడ్ బ్రేకర్లు లేకపోవడం వల్ల ప్రమాదాలు పెరుగుతు న్నాయని తెలిపారు. ప్రతి 50 కిలోమీటర్లకు ఒకచోట రవాణా కార్మికులకు విశ్రాంతి కేంద్రాలు ఏర్పాటు చేయాలని, రోడ్ల వెడల్పు పెంచాలని, ట్రాఫిక్ తగ్గించే విధంగా పోలీస్ సిబ్బంది నియామకం చేయాలని డిమాండ్ చేశారు.ప్రస్తుతం ట్రాఫిక్ సిబ్బంది కార్యాలయాల్లో కూర్చొని సీసీకెమెరాల ఆధారంగా ఇష్టారాజ్యంగా చలాన్లు వేస్తూ ప్రజలను ఇబ్బంది పెడుతున్నారని ఆరోపించారు. సీఎం చేసిన వ్యాఖ్యలు కొనసాగితే రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాలు, ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ సీనియర్ నాయకులు జంగయ్య, డి.పోచయ్య, అలాగే రాజేంద్రనగర్ చౌరస్తా ఆటో ట్రాన్స్‌పోర్ట్ వర్కర్స్ యూనియన్ నాయకులు మేకల అశోక్, పొన్న మౌని, యాదగిరి, మంజుల చంద్రశేఖర్, టిల్లు, ఎండి ఉమర్, మేకల మహేందర్, వినీత్, చరణ్, సురేష్, వెంకటేష్, రవి, బలరాం, ఎండీ జిలాని తదితరులు పాల్గొన్నారు.







# తాత్కాలిక పరిష్కారం వద్దు.. శాశ్వత పరిష్కారం ముద్దు

### - పట్టుబట్టి పనులు చేయిస్తున్న మహేష్ గౌడ్

**మైలర్‌దేవ్‌పల్లి జనవరి 13 ( వార్త వేదిక సూర్య):**
మైలర్ దేవ్ పల్లి డివిజన్ పరిధిలోని ఆదర్శ కాలనీలో ఏళ్ల తరబడి వేధిస్తున్న ప్రధాన డ్రైనేజీ సమస్యకు ఎట్టకేలకు పరిష్కారం లభించింది. కాంగ్రెస్ పార్టీ ఎన్ఎస్‌యూఐ రాజేంద్రనగర్ సీనియర్ నాయకుడు బి. మహేష్ గౌడ్ చొరవతో అధికారులు నూతన పైపులైన్ పనులను ప్రారంభించారు. గత కొన్ని సంవత్సరాలుగా ఆదర్శ కాలనీ ప్రధాన రహదారిపై మురుగునీరు నిలిచిపోవడంతో స్థానికులు, వాహనదారులు, మరియు ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గతంలో హెచ్.ఎమ్. డబ్ల్యూ.ఎస్. ఎస్.బి అధికారులకు పలుమార్లు ఫిర్యాదు చేసినా, వారు కేవలం తాత్కాలిక మరమ్మతులు మాత్రమే చేసేవారు. దీనివల్ల వారం రోజులకే సమస్య మళ్ళీ మొదటికి వచ్చి మురుగునీరు రోడ్లపైకి వచ్చేది. ఈ సమస్యను శాశ్వతంగా పరిష్కరించాలని కోరుతూ బి. మహేష్ గౌడ్ ఇటీవల హెచ్.ఎమ్.డబ్ల్యూ.ఎస్.ఎస్.బి జనరల్ మేనేజర్ సాయి లక్ష్మి ని కలిసి వినతి పత్రం అందజేశారు. కాలనీ వాసుల ఇబ్బందులను ఆయన వివరించగా, జీఎం సానుకూలంగా స్పందించారు. సమస్య తీవ్రతను గుర్తించిన ఆమె, వెంటనే కొత్త పైపులైన్ నిర్మాణానికి నిధులు మంజూరు చేసి పనులను ప్రారంభించాలని ఆదేశించారు. ప్రస్తుతం రహదారిపై కొత్త పైపులైన్ వేసే పనులు యుద్ధప్రాతిపదికన జరుగుతున్నాయి.

ఈ సందర్భంగా మహేష్ గౌడ్ మాట్లాడుతూ..

ప్రజల కష్టాలను స్వయంగా చూసి, ఈ సమస్యకు ముగింపు పలకాలని అధికారులను కోరాము. మా విన్నపానికి స్పందించి తక్షణమే కొత్త పైపులైన్ పనులు ప్రారంభించిన జీఎం సాయి లక్ష్మి కి ధన్యవాదాలు. ఆదర్శ కాలనీ ప్రజలకు ఇకపై డ్రైనేజీ కష్టాలు ఉండవు. కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందుకు సాగుతాం."

ఈ కార్యక్రమంలో స్థానిక కాలనీ ప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొని సంతోషం వ్యక్తం చేశారు.

### కరడు కట్టిన ఇద్దరు దోపిడి దొంగలను

# అరెస్టు చేసిన నల్లగొండ జిల్లా పోలీసులు

### - అడిషనల్ ఎస్పి జి.రమేష్

**నల్లగొండ, జనవరి 13 (వార్తా వేదిక సూర్య):**
నల్లగొండ జిల్లా పోలీసు లు దొంగతనం కేసు లో ఇద్దరు నేరస్తులను అరెస్టు చేశారు. నల్లగొండ లోని జిల్లా పోలీసు కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో అడిషనల్ ఎస్పి జి. రమేష్ ఈ కేసుకు సంబంధించిన వివరాలను వెల్లడించారు. కేతేపల్లి మండలం లోని ఇనుపాముల గ్రామానికి చెందిన ఉప్పుల వెంకట రమణ 28 నవంబర్ 2025 న రాత్రి 7.30 గంటల సమయంలో తన ఇంటి ముందు గేదెలను కట్టి వేస్తుండగా ఒక గుర్తు తెలియని వ్యక్తి అందాజ 20-25 సం,,ల వయస్సు గల వ్యక్తి తన వద్దకు వచ్చి, కత్తితో బెదిరించి, కత్తి తో గాయపరిచి తన మెడలో ఉన్న బంగారు పూస్తేల తాడు, చెవి దిద్దులు దొంగతనం చేసుకొని పారిపోయినాడు అని కేతేపల్లి పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు ఇవ్వగా, కేసు నమోదు చేసి పరిశోదన ప్రారంభించారు. పరిశోదనలో బాగంగా జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవర్ ఆదేశానుసారం, నల్లగొండ డిఎస్పీ పర్యవేక్షణలో శాలిగౌరారం సి. ఐ, సి సి ఎస్ సి ఐ చంద్ర శేఖర్ రెడ్డి, జితేందర్ రెడ్డి, సీసీఎస్ సిబ్బంది, కేతేపల్లి ఎస్సై లు సిబ్బందితో సంయుక్తంగా సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించి కేసులోని నేరస్థులైన గునిగంటి మహేష్ అలియాస్ నాగరాజు ను, పాత్లవత్ వినయ్ ల ను మంగళవారం అరెస్టు చేసి విచారించగ గునిగంటి మహేష్ అలియాస్ నాగరాజు పాత నేరస్థుడు ఇతను గతంలో 2012 నుండి 2017 వరకు చైతన్యపురి, సరోర్నగర్, సూర్యాపేట గ్రామీణ, కుషాయిగూడ మరియు ఘట్‌కేసర్ పోలీస్ స్టేషన్ల పరిధిలో ఇళ్ళ దొంగతనం, ఇళ్ళ చోరీ, వాహనాలు, సెల్‌ఫోన్ దొంగతనాల వంటి (34) కేసుల్లో అరెస్టు అయి జైలుకు పోయినాడు. 2018 లో




రాచకొండ పోలీస్ వారు పి డి యాక్ట్ లో అరెస్టు చేసి జైలుకు పంపించగా 2021 లో జైలు నుండి విడుదల అయ్యాడు. 2021 లో చెర్లపల్లి సెంట్రల్ జైలు నుండి విడుదలయ్యాక, 2021 సం,,ము నుండి 2025 వరకు 18 కేసులలో చైతన్యపురి, చిట్యాల, హయాత్ నగర్, చివ్వెంల, యల్.బి నగర్, గరిడేపల్లి, సూర్యాపేట గ్రామీణ, కట్టంగూర్ పోలీస్ స్టేషన్ల పరిధిలో దొంగతనలు చేసి జైలుకు వెళ్ళాడు.

జైలు నుండి విడుదల అయిన తరువాత గునిగంటి మహేష్ అలియాస్ నాగరాజు తన చెడు అలవాట్లకు ఖర్చులు తీర్చుకోవ డానికి, మరలా దొంగతనాలకు పాల్పడాలని నిర్ణయించుకుని సిటి లో దొంగతనలు చేస్తే పోలీస్ వారు పట్టుకుంటారేమో అని అనుమానంతో గ్రామీణ ప్రాంతాలలో దొంగతనలు చేసి, తక్కువ సమయములో ఎక్కువ డబ్బులు సంపాదించాలనే ఉద్దేశ్యముతో 28. నవంబర్ 2025 న రాత్రి సుమారు 07.30 గంటలకు నకిరేకల్ పట్టణ శివారు ఊరు అయిన ఇనుపముల గ్రామ శివారులో ఫిర్యాదురాలు తన ఇంటి ముందు గేదెల షెడ్డులో, గేదెలు కట్టేస్తుండగా తన తో పాటు తెచ్చుకున్న కత్తి తీసి ఆమె జుట్టు పట్టుకొని, కత్తి ఆమె మెడ మీద పెట్టి అరిస్తే చంపుతా అని బెదిరించి ఆమెను ఆమె ఇంటి పక్కన ఉన్న చెట్ల పొదలలోకి గుంజుకొని వెళ్ళి. కత్తి తో ఆమెను గాయపరిచి ఆమె మెడలో ఉన్న బంగారు పూస్తేల తాడు, చెవి దిద్దులు లాక్కొని పారిపోయాడు. దొంగతనం చేసి పారిపోతు నార్కెట్పల్లి పరిధిలో ఒక మోటార్ సైకల్ దొంగతనం చేసుకొని, హైదరాబాద్ వెళ్ళి అక్కడ చెవిదిద్దులు, పూస్తేలు గుర్తు తెలియని వ్యక్తి కి అమ్ముకొని, తన తో పాటు దొంగతనం చేసిన తన స్నేహితుడు అయిన పాత్లవత్ వినయ్,అను అతనిని కలిసి తాను చేసిన దొంగతనం గురించి చెప్పి, దొంగలించిన సొత్తు ఇచ్చి దాచిపెట్టమని వీలు చూసుకొని కొన్ని రోజుల తరువాత బంగారం అమ్మి నీకు ఎక్కువ డబ్బులు ఇస్తాను అప్పటి వరకు దొంగతనం చేసిన బంగారు పూస్తేలతాడు, మోటార్ సైకల్ లు అతని వద్ద పెట్టుకోని చెప్పి, అంతవరకు కొన్ని డబ్బులు ఇవ్వమని చెప్పగా అప్పుడు ఏ-2 పాత్లవత్ వినయ్, ఏ-1 కు 5 వేల రూపాయలు ఇస్తాడు.

దొంగతనం చేసిన 3 రోజుల తరువాత గునిగంటి మహేష్ అలియాస్ నాగరాజు మరల హైదరాబాద్ నుండి నార్కెట్.పల్లి వచ్చి ఒక ఇంటి ముందు పార్క్ చేసిన మోటార్ సైకల్ ను దొంగతనం చేసి గునిగంటి మహేష్, అతని స్నేహితుడు అయిన వినయ్ లు దొంగలించిన సొమ్ము అమ్ముటకు వెల్లుచుండగా కొర్లపహాడ్ టోల్ ప్లాజా వద్ద పట్టుబడి చేసి వారి వద్ద నుండి పూస్తేల తాడు, రెండు మోటార్ సైకల్, ఒక సెల్ ఫోన్ స్వాదిన పరుచుకున్నారు. ఈ దొంగతనం కేసును ఛేదించిన డి ఎస్పీ శివరాం రెడ్డి నల్గొండ, సి.ఐ శాలిగౌరారం కొండల్ రెడ్డి, సి సి ఎస్ సి ఐ చంద్ర శేకర్ రెడ్డి, జితేందర్ రెడ్డి,యస్.ఐ కేతేపల్లి సతీష్, సిబ్బందిని సీసీఎస్ ఎస్.ఐ విజయ్ కుమార్, హెడ్ కానిస్టేబుల్ విష్ణు వర్ధన్ గిరి, వహిద్ పాషా, శ్రీనివాస్ రెడ్డి, ఫయాజ్, కానిస్టేబుల్ విజయ్ కుమార్ లను అడిషనల్ ఎస్పీ నల్లగొండ అభినందించారు.

www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY




# రజక వృత్తి దారుల సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ

**రజకులకు సామాజిక భద్రత కల్పించాలి**

**పైళ్ళ ఆశయ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి**

**చౌటుప్పల్, జనవరి 13 (వార్తా వేదిక సూర్య):** చౌటుప్పల్ మండలం, మున్సిపల్ రజక వృత్తి దారుల సంఘం 2026 క్యాలెండర్ చౌటుప్పల్ బస్టాండ్ వద్ద వీరనారి చాకలి ఐలమ్మ గారి విగ్రహం వద్ద మండల అధ్యక్షులు భాతరాజు యాదగిరి అధ్యక్షతన క్యాలెండర్ ఆవిష్కరించడం జరిగింది.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన తెలంగాణ రజక వృత్తిదారుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పైళ్ళ ఆశయ్య మాట్లాడుతూ స్వాతంత్రం వచ్చి 75 ఏండ్లు నిండిన కూడా రజకులు సామాజిక,ఆర్థిక, రాజకీయంగా తీవ్రంగా అత్యంత వెనుకబడి ఉన్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. రజకుల హక్కులు సాధనలో రజక వృత్తిదారుల సంఘం ముందుండి పోరాడుతుందని ఆ సంఘం క్యాలెండర్ ని రాష్ట్రవ్యాప్తంగా అన్ని మండలాలు ఈ సందర్భంగా ఆవిష్కరణ జరిగాయని. గత సంవత్సరంలో మేము నిర్వహించిన కార్యక్రమాలు పోరాటాల మూలంగా కొన్ని హక్కులు సాధించబడ్డాయని మరికొన్నిటిని ప్రభుత్వాలు వెంటనే మా సమస్యలు పరిష్కారం చేసి 50 ఏండ్లు నిండిన రజకవృత్తిదారులందరికీ వృద్ధాప్య పెన్షన్ ఏర్పాటు చేయాలని, ప్రభుత్వం బీసీ కార్పొరేషన్ ద్వారా ప్రతి ఒక్కరికి పది లక్షల వరకు రుణాలు అందించాలని, ప్రత్యేక రక్షణ చట్టం చౌటుప్పల్ మున్సిపాలిటీలో కమిటీ హాల్ స్థలం కేటాయించి భవనానికి నిధులు కేటాయించాలని కోరారు. చౌటుప్పల్ మెడ్రన్ లాండ్రీ యూనిట్సని పనులు వెంటనే చేపట్టి వృత్తిదారులకు అందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ మండలం అధ్యక్షులు బాతరాజు యాదగిరి, మున్సిపల్ అధ్యక్షులు కానుగు బాలరాజు, గౌరవ అధ్యక్షులు కేతరాజు అచ్చయ్య, మండల ప్రధాన కార్యదర్శి సామకూర యాదయ్య,మున్సిపల్ ప్రధాన కార్యదర్శులు బాతరాజు దశరథ,మలిగే బాలకృష్ణ,మండల ఉపాధ్యక్షులు మలిగే నరసింహ, కానుగు శివకుమార్, ముదిగొండ వెంకటేష్, పెడకంటి లింగస్వామి కొలుకులపల్లి సాలయ్య ,భొల్లారం లక్ష్మీనారాయణ ,బాతరాజు యాదయ్య ,కేతరాజు శేఖర్ సింగల్ విండో డైరెక్టర్ బాతరాజు సాయిలు, ఎస్ లింగటం ఉపసర్పంచి, బాతరాజు ధనంజయ్, మలిగే కృష్ణ, మలిగే చంద్రయ్య గ్రామ శాఖ అధ్యక్షులు మరియు మండల రజక సోదరులు పాల్గొన్నారు.

# మహిళలు అన్ని రంగాలలో ముందు ఉండాలి : డాక్టర్ ప్రియాంక

**చౌటుప్పల్, జనవరి 13 (వార్తా వేదిక సూర్య):** మహిళలు అన్ని రంగాలలో ముందుండాలని చౌటుప్పల్ డాక్టర్ బోనకల్ లిస్ట్ ప్రియాంక అన్నారు. మంగళవారం చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధిలోని విద్యానగర్ కాలనీ లో జిల్లా ఐద్వా ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు జిల్లా ఐద్వా అధ్యక్షురాలు అవ్వారు రామేశ్వరి అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రియాంక మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ గైనకాలజిస్ట్ డాక్టర్ ప్రియాంక విచ్చేసి సభను ఉద్దేశించి మాట్లాడారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళల్లో ఎన్నో తెలివితేటలు సృజనాత్మకత ఉన్నాయని వాటిని వెలికి తీయాలని కేవలం వంటింటికి మాత్రమే కాకుండా అన్ని రంగాలలో అభివృద్ధి చెందాలని, ఆడపిల్లలకు చిన్న వయసులో పెళ్లిళ్లు చేయవద్దని ఆడవారు ఆరోగ్య సమస్యలను అశ్రద్ధ వహించొద్దని ఆడపిల్లలపై జరుగుతున్న అన్యాయాలను





వ్యతిరేకించాలని ప్రభుత్వాలు ఉచిత విద్య అందరికీ అందుబాటులో ఉండాలని అంతేకాక ఆడపిల్లల్ని పుట్టనిద్దాం పెరగనిద్దాం అని వివరించారు అంతేకాక మహిళల హక్కులు యధావిధిగా అమలు చేయాలని వారికి చదువుకునే హక్కు ఉద్యోగం చేసే హక్కు ఉందని, ముగ్గులు వేసిన మహిళా మణులను చాలా అందంగా వేసి వారి యొక్క ప్రతిభను చాటుకున్నారని చెప్పారు. తర్వాత ఐద్వా జిల్లా అధ్యక్షురాలు అవ్వరు రామేశ్వరి మాట్లాడుతూ ప్రతి సంవత్సరం కమిటీ తరపున ముగ్గుల పోటీలు ఆటల పోటీలు నిర్వహిస్తున్నామని అందులో గెలుపొందిన వారికి బహుమతులు అందజేస్తున్నామని మహిళలు అని రంగాల్లో రాణించాలని ఐత్వ జాతీయ మహాసభలలో మహిళా మణులు పాల్గొనాలని మహిళా హక్కుల్ని కాపాడుకునేందుకు ముందుకు రావాలని మనువాదాన్ని తిప్పి కొట్టాలని మనువాదం మహిళల హక్కులను అణచివేస్తుంది ఇప్పటికీ కొంతమంది బాలికలు చదువుల మధ్యలో ఆపేసి ఇంటికి పరిమితం అవుతున్నారని, అతివల అందరూ వారి హక్కుల్ని కాపాడుకోవాలని తెలియజేశారు విజేతలకు బహుమతులు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ అధ్యక్షులు జయమ్మ, రేష్మ,రజిత, అండాలు తదితరులు పాల్గొన్నారు.

# జాతీయస్థాయి పోటీలకు మర్యాల విద్యార్థినిలు

**బొమ్మలరామారం, జనవరి 13 (వార్తా వేదిక సూర్య):** బొమ్మలరామారం మండలం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మర్యాల విద్యార్థినిలు శ్రావణి మరియు శ్రేష్ఠ డిసెంబర్ 30 నుండి జనవరి 01వరకు వికారాబాద్ జిల్లా తాండూర్ లో నిర్వహించిన 69వ రాష్ట్రస్థాయి పాఠశాలల క్రీడల అండర్ 14 బాలికల ఖో ఖో పోటీలలో ఉమ్మడి నల్లగొండ జిల్లా కు ప్రాతినిధ్యం వహించి ఉమ్మడి నల్లగొండ జిల్లా జట్టు తృతీయ స్థానం సాధించుటలో ఉత్తమ ప్రతిభ కనబరచి ఈనెల 16 నుండి 21 వరకు రాజస్థాన్ రాష్ట్రం, కేక్రి లో నిర్వహిస్తున్న 69వ జాతీయ స్థాయి పోటీలలో పాల్గొనే తెలంగాణ రాష్ట్ర పాఠశాల క్రీడల అండర్ 14 బాలికల ఖో ఖో జట్టుకు ఎంపిక అయ్యారని రాష్ట్ర ఉత్తమ ప్రధానోపాధ్యాయ అవార్డు గ్రహీత పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీమతి పగిడిపల్లి నిర్మలజ్యోతి గారు తెలియజేశారు.

ఎంపికైన విద్యార్థినిలు శ్రావణి మరియు శ్రేష్ఠ లను పాఠశాలలో ఏర్పాటు చేసిన అభినందన కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు పుష్పగుచ్ఛంతో అభినందనలు తెలుపుతూ విద్యార్థులు శ్రావణి మరియు శ్రేష్ఠ లను ఆదర్శంగా తీసుకొని






రాబోవు రోజుల్లో మరింత మంది క్రీడాకారులు జాతీయ అంతర్జాతీయ స్థాయిలో రాణించాలని ఆకాంక్షిస్తూ శుభాకాంక్షలు తెలియజేసారు. జాతీయ పోటీలకు ఎంపిక కాబడిని విద్యార్థినిని జిల్లా విద్యాశాఖ అధికారి సత్యనారాయణ గారు, జిల్లా యువజన క్రీడల అధికారి ధనుంజయులు గారు, గ్రామ సర్పంచ్ సంగి గణేష్ గారు, మండల విద్యా శాఖ అధికారి శ్రీమతి రోజారాణి గారు, జిల్లా పాఠశాల క్రీడల కార్యదర్శి కందాడి దశరథ రెడ్డి గారు,గ్రామ పంచాయతి సభ్యులు, పురప్రముఖులు, పాఠశాల ఉపాధ్యాయ బృందం స్వరూప రాణి, సిద్దులు, రాజు, ముఖిద్, రవీశ్వర్, సుజాత, శోభ, శ్రీధర్, నాగజ్యోతి, శ్రీదేవి, గోపాల్, సుష్మ, మంజుల, భవాని, జహంగీర్ మరియు విద్యార్థుల తల్లిదండ్రులు అభిందించారు.

# శిలార్మీయగూడెంలో తిప్పర్తి మండల స్థాయి కబడ్డీ పోటీలు విజయవంతం

**నల్లగొండ, జనవరి 13 (వార్తా వేదిక సూర్య):** శిలార్మీయగూడెం గ్రామంలో తిప్పర్తి మండల స్థాయి కబడ్డీ పోటీలు వరకు మూడు రోజుల పాటు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ పోటీల్లో మొత్తం 37 జట్లు పాల్గొనగా మొదటి బహుమతి -- త్రిపురారం రెండవ బహుమతి - శిలార్మీయగూడెం, మూడవ బహుమతి - పోరెడ్డిగూడెం జట్లు గెలుచుకున్నాయి. ఈ పోటీల ముగింపు కార్యక్రమానికి శిలార్మీయగూడెం ప్రభుత్వ పాఠశాల పూర్వ విద్యార్థి, గ్రామవాసి, నల్గొండ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల సివిల్ విభాగం హెడ్, రాష్ట్ర షెడ్యూల్డ్ కాస్ట్, షెడ్యూల్డ్ ట్రైబ్ ఉపాధ్యాయుల సంఘం అధ్యక్షులు శ్రీ మీసాల సైదులు, పిట్టల నరసింహ (పాలిటెక్నిక్ వర్క్‌షాప్ సూపరింటెండెంట్), గోలి వెంకన్న (ఎంట్రప్రెన్యూర్) ముఖ్య అతిథులుగా హాజరై విజేతలకు ప్రైజ్ మనీ, మెమొంటోలు అందజేసి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా మీసాల సైదులు మాట్లాడుతూ,"వెయ్యి మందికీ లోపల జనాభా ఉన్న ఈ చిన్న



గ్రామం నుంచి డాక్టర్లు, ఉపాధ్యాయులు, పోలీసులు, ఇంజనీర్లు వంటి ప్రభుత్వ ఉద్యోగులు పెద్ద సంఖ్యలో రావడం గర్వకారణం. తిప్పర్తి మండలంలోనే శిలార్మీయగూడెం ఒక ఉన్నతమైన గ్రామంగా నిలవడం ఎంతో ఆనందంగా ఉంది. ఇలాంటి గ్రామంలో జన్మించడం నా అదృష్టం" అని తెలిపారు. ఈ క్రీడా పోటీలను విజయవంతంగా నిర్వహించిన కమిటీ కార్యవర్గ సభ్యులను ఆయన ప్రత్యేకంగా అభినందించారు. ముఖ్యంగా కాంగ్రెస్ సీనియర్ మండల నాయకులు చింతకుంట్ల సుదర్శన్ రెడ్డి కి, మాస్ లీడర్, కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు బండి సంజయ్, యూత్ అధ్యక్షులు రాయి నాగరాజు, సోషల్ మీడియా అధ్యక్షులు చెదురుపల్లి నవీన్, ఎలిజాల రవి, కోశాధికారి చెరుకుపల్లి నాగరాజు, వార్డ్ మెంబర్ చెదురుపల్లి శ్రవణ్, లోడండంగి నాగరాజు, బండి వంశీలకు కృతజ్ఞతలు తెలిపారు. టీమ్ ఆర్గనైజేషన్ కమిటీ సభ్యులు చెదురుపల్లి రమేష్, బొడ్డు పల్లి గోపి, నిమ్మగోటి సాయి, గుడాల కార్తీక మరియు గ్రామ ఆస్తులు గారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. పోటీల నిర్వహణలో సహకరించిన కార్యవర్గ సభ్యులందరికీ, గ్రామ ప్రజలందరికీ ఆయన హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు.

# ఆటో డ్రైవర్లకు విస్తృత రోడ్డు భద్రత అవగాహన సదస్సు

**నల్లగొండ , జనవరి 13 (వార్తా వేదిక సూర్య)**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, పోలీస్ శాఖ ఆధ్వర్యంలో చేపట్టిన Arrive Alive - Road Safety Campaign-2026 కార్యక్రమంలో భాగంగా, జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు, అడిషనల్ ఎస్పీ జి.రమేష్ ఆధ్వర్యంలో నల్గొండ జిల్లాలో ఆర్‌టీసీ,ఆటో డ్రైవర్లకు రోడ్డు భద్రతపై విస్తృత అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో అడిషనల్ ఎస్పీ రమేష్ మాట్లాడుతూ..రోడ్డు ప్రమాదాలలో ఎక్కువగా ప్రాణ నష్టం జరగడానికి మానవ తప్పిదాలే ప్రధాన కారణమని తెలిపారు. ముఖ్యంగా అతివేగం, మద్యం సేవించి వాహనం నడపడం, మొబైల్ ఫోన్ వినియోగం, సీట్‌బెల్ట్, హెల్మెట్ ధరించకపోవడం వంటి కారణాల వల్ల అనేక కుటుంబాలు అకాలంలో తమ ఆత్మీయులను కోల్పోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఆర్‌టీసీ, ఆటో డ్రైవర్లు రోజూ వందలాది మంది ప్రయాణికుల ప్రాణాలకు భద్రత కల్పించే బాధ్యతను మోస్తున్నారని, అందు వల్ల వారు మరింత బాధ్యతాయుతంగా వ్యవహరించాల్సిన అవసరం ఉందని సూచించారు.

ముఖ్యంగా డ్రైవర్లకు మద్యం సేవించి వాహనం నడపడం పూర్తిగా నిషేధం అని అన్నారు. వేగ పరిమితులు,ట్రాఫిక్ సిగ్నల్స్, రోడ్డు సూచిక బోర్డులను గమనిస్తూ వాహనాలు నడపాలని తెలిపారు. వాహనాలు నడిపేటప్పుటడు మొబైల్ ఫోన్ వినియోగించకూడదు, ప్రయాణికులను సురక్షితంగా





ఎక్కించి దించాలని అన్నారు. వాహనాల సాంకేతిక పరిస్థితి (బ్రేకులు, లైట్లు మొదలైనవి) తరచూ తనిఖీ చేయాలి, ప్రమాదాలు జరిగే ప్రాంతాల్లో ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని పేర్కొన్నారు. అలాగే రోడ్డు ప్రమాదాలు జరిగితే ఎలా స్పందించాలి, బాధితులకు ప్రాథమిక సహాయం ఎలా అందించాలి అనే అంశాలపై కూడా డ్రైవర్లకు అవగాహన కల్పించారు. జిల్లా వ్యాప్తంగా Arrive Alive కార్యక్రమంలో భాగంగా ఈ నెల 24 వరకు రోడ్డు ప్రమాదాల సంఖ్యను తగ్గించడమే లక్ష్యంగా, రాబోయే రోజుల్లో కూడా గ్రామ స్థాయిలో పాఠశాలలు, కళాశాలలు, డ్రైవర్లు, సాధారణ ప్రజల కోసం ఇలాంటి అవగాహన కార్యక్రమాలు, తనిఖీలు, కఠిన చర్యలు కొనసాగిస్తామని పోలీస్ అధికారులు స్పష్టం చేశారు. అనంతరం రోడ్డు భద్రత ప్రతిజ్ఞ సదస్సు ముగింపులో Arrive Alive రోడ్డు భద్రత ప్రతిజ్ఞ కార్యక్రమం నిర్వహించబడింది. ఈ సందర్భంగా హాజరైన ఆర్‌టీసీ, ఆటో డ్రైవర్లు అందరూ రోడ్డు నిబంధనలు తప్పనిసరిగా పాటిస్తామని, ప్రయాణికుల ప్రాణ భద్రతకే మొదటి ప్రాధాన్యత ఇస్తామని, ప్రమాద రహిత ప్రయాణానికి సహకరిస్తామని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమలో డిప్యూటీ ట్రాన్స్పోర్ట్ కమిషనర్ వాణి,నల్లగొండ డిఎస్పీ శివరాం రెడ్డి, టు టౌన్ ఎస్.ఐ సైదులు,ఆర్. టి.సి డిప్యూటీ రిజినల్ మేనేజర్ రాంరెడ్డి,డి.ఏం వెంకటరమణ, డి.టి.ఆర్బి రిటైర్ సీఐ అంజయ్య,ఆర్‌టీసీ అధికారులు, రవాణా శాఖ సిబ్బంది, అలాగే పెద్ద సంఖ్యలో ఆర్‌టీసీ, ఆటో డ్రైవర్లు హాజరయ్యారు.






# పేద ప్రజలకు కల్యాణ లక్ష్మి ఒక వరం

**- మార్కెట్ చైర్మన్ ఉర్దూ వెంకటయ్య**

**చౌటుప్పల్, జనవరి 13 (వార్తా వేదిక సూర్య):** కళ్యాణలకు పథకం పేద ప్రజలకు ఒక వరం లాంటిదని చౌటుప్పల్ మార్కెట్ కమిటీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య అన్నారు. మంగళవారం మనోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారంతో ఆదేశాల మేరకు చౌటుప్పల్ వివిధ గ్రామాలకు మరియు మున్సిపాలిటీ చెందిన లబ్ధిదారులకు ప్రభుత్వ అధికారులు, తాజా మాజీ ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కళ్యాణ లక్ష్మి 49 మరియు సీఎం రిలీఫ్ ఫండ్ 34 చెక్కులను అందించారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి, ఎమ్మార్వో వీర బాయ్,మండల అధ్యక్షులు బోయ దేవేందర్, మున్సిపాలిటీ అధ్యక్షులు సుర్వి నర్సింహగౌడ్, రెవిన్యూ అధికారులు బాణాల రామ్ రెడ్డి, సుధాకర్ రావు,వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్లు, జిపిఓ లు మాజీ కౌన్సిలర్లు, ముఖ్య నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రిటైర్డ్ ఉద్యోగుల సంఘం చౌటుప్పల్ డైరీ ఆవిష్కరణ

**చౌటుప్పల్, జనవరి 13 (వార్తా వేదిక సూర్య):** యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ తెలంగాణ రాష్ట్ర రిటైర్డ్ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో దినచర్య పుస్తకం (డైరీ) ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించడం అయినది. ఈ కార్యక్రమమునకు సంఘం అధ్యక్షులు భీముడి మోహన్ రెడ్డి అధ్యక్ష నిర్వహించారు. నూతన డైరీ ని చౌటుప్పల్ సబ్ ట్రెజరీ ఆఫీసర్




ఆవిష్కరించారు. సంఘం ప్రధాన కార్యదర్శి కానుగుల వెంకటయ్య సాగతో ఉపన్యాసం చేశారు. ఈ కార్యక్రమంలో డైరీ తో పాటు కాలమానాన్ని మరియు సంఘం సంవత్సర ప్రణాళిక ఆవిష్కరించడం జరిగింది. రిటైర్డ్ ఉద్యోగులకు ఆఫీసర్ భోగి పర్వదిన సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. ఉద్యోగులందరికీ నూతన సంవత్సరం మంచి ఆరోగ్యం ప్రసాదించాలని ఆకాంక్షించారు.

ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రభుత్వం రిటైర్డ్ ఉద్యోగ సంఘం జిల్లా కార్యదర్శి బాతరాజు ఆగయ్య ,సంగం ఆర్థిక కార్యదర్శి బడుగుల శ్రీరాములు, ప్రచార కార్యదర్శి నారగోని కృష్ణ గౌడ్, సభ్యులు బద్దం వసంత, సబ్ ట్రెజరీ ఆఫీసర్ సిబ్బంది పాల్గొన్నారు..

# కొబ్బరికాయల వేలం దక్కించుకున్న మహబూబ్నగర్ వాసి

**చౌటుప్పల్, జనవరి 13 (వార్తా వేదిక సూర్య):** చౌటుప్పల్ మండలంలోని దండు మల్కాపురంలోని శ్రీ ఆందోల్ మైసమ్మ దేవాలయంలో 2026-27 సంవత్సరములకు కొబ్బరికాయలు పూజా సామాగ్రి అమ్ముకునే వేళము మంగళవారం నిర్వహించగా సి. కార్తీక్




మహబూబ్నగర్ 46,05,000/- రూపాయలకు దక్కించుకున్నారని కార్యనిర్వాహణాధికారి సల్వాది మోహన్ బాబు తెలియజేశారు. పర్యవేక్షణ అధికారిగా బాలకృష్ణ సమక్షంలో నిర్వహించగా కిరాణా జనరల్ స్టోర్ నిర్వహించు కొనుహక్కు వేలమునకు ఇద్దరు మాత్రమే పాల్గొనడం వలన వాయిదా వేయడమైనది ఈ కార్యక్రమం నందు గ్రామ సర్పంచ్ గిరకటి నిరంజన్ గౌడ్ మరియు వార్డ్ మెంబర్లు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ఈ-వేస్ట్ను నిర్లక్ష్యం చేస్తే భవిష్యత్ తరాలకు ప్రమాదం

**అసోసియేషన్ అధ్యక్షులు వీడేం రమేష్**

**మైలర్ దేవ్ పల్లి జనవరి 13 ( వార్త వేదిక సూర్య):** రాజేంద్రనగర్ జోన్ అత్తాపూర్ సర్కిల్ పరిధిలోని మార్కండేయ నగర్లో మంగళవారం ఎలక్ట్రానిక్ ఈ-వేస్ట్ శానిటేషన్ డ్రైవ్ కార్యక్రమాన్ని నిర్వహించారు..ఈ కార్యక్రమంలో స్థానిక అసోసియేషన్ అధ్యక్షులు వీడేం రమేష్, శ్రీ సత్యసాయి పొదుపు సంఘం అధ్యక్షులు పగిడిమర్రి సూర్యనారాయణ ముఖ్యంగా పాల్గొన్నారు. శానిటేషన్ సిబ్బందితో కలిసి కాలనీలో ఇంటి ఇంటికి వెళ్లి ఈ-వేస్ట్ వల్ల కలిగే ప్రమాదాలపై ప్రజలకు అవగాహన కల్పించి, వినియోగంలో లేని ఎలక్ట్రానిక్ వ్యర్థాలను సేకరించారు. ఈ సందర్భంగా అసోసియేషన్ అధ్యక్షులు వీడేం రమేష్, శ్రీ సత్యసాయి పొదుపు సంఘం అధ్యక్షులు పగిడిమర్రి సూర్యనారాయణ మాట్లాడుతూ,నేటి ఆధునిక జీవితంలో ఎలక్ట్రానిక్ పరికరాల వినియోగం



విపరీతంగా పెరిగిందని, వాటి వల్ల ఉత్పత్తి అవుతున్న ఈ-వేస్ట్ను నిర్లక్ష్యం చేస్తే భవిష్యత్ తరాలకు తీవ్ర పర్యావరణ సమస్యలు ఎదురవుతాయని హెచ్చరించారు. వినియోగంలో లేని మొబైల్ ఫోన్లు, కంప్యూటర్లు, బ్యాటరీలు, ఎలక్ట్రిక్ పరికరాలను చెత్తతో కలిపి పడేయడం వల్ల విషపదార్థాలు నేలలోకి చొరబడి భూగర్భజలాలను కలుషితం చేస్తాయని తెలిపారు. ఈ-వేస్ట్ను శాస్త్రీయంగా సేకరించి, పునర్వినియోగానికి పంపితే పర్యావరణ పరిరక్షణతో పాటు ప్రజారోగ్యం కూడా కాపాడబడుతుందని అన్నారు. ప్రజల భాగస్వామ్యం లేకుండా శుభ్రమైన నగరం సాధ్యం కాదని, ప్రతి కుటుంబం బాధ్యతగా ఈ-వేస్ట్ను వేరుగా నిల్వ చేసి, ఇలాంటి శానిటేషన్ డ్రైవ్లకు సహకరించాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం ద్వారా మార్కండేయ నగర్ను ఆదర్శ కాలనీగా తీర్చిదిద్దడమే తమ లక్ష్యమని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు ధనలక్ష్మి, భాగ్యమ్మ, పావని, ఆర్పీలు స్వప్నలత, నాగమణి, హేమలత, సంధ్య, అలాగే సూపర్వైజర్ జై ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## ఇద్దరు భామల పాత కథకు...
# కొత్త కథనం



### హాస్యోచితంగా భర్త మహాశయులకు విజ్ఞప్తి మూవీ

ఓ కుటుంబ కథని ఎంచుకుని రవితేజ చేసిన సినిమానే 'భర్త మహాశయులకు విజ్ఞప్తి' సున్నితమైన కథలకు పెట్టింది పేరైన కిశోర్ తిరుమల దర్శకుడు కావడంతో రవితేజని కొత్తగా చూసే అవకాశం ఉంటుందనే ఆశ ప్రేక్షకుల్లో కలిగింది. రామ్ సత్యనారాయణ (రవితేజ), బాలామణి (డింపుల్ హయాతి) భార్యాభర్తలు. తన భర్త రామ్‌పై బాలామణికి ఎంతో నమ్మకం. తను తప్ప వేరే ప్రపంచం తెలియని మనిషి అనుకుంటుంది. తన కుటుంబానికి చెందిన వ్యాపార వ్యవహారాల్లో భాగంగా రామ్ స్పెయిన్ వెళ్లాల్సి వస్తుంది. అక్కడ అనుకోకుండా మానస శెట్టి (ఆషికా రంగనాథ్)తో బంధం ఏర్పడుతుంది. తనకి పెళ్లయ్యిందనే విషయాన్ని దాచి మరీ, తనని తాను సత్య అని పరిచయం చేసుకుని మానసకు దగ్గరవుతాడు. ఏమీ జరగనట్టే ఇంటికి తిరిగొచ్చిన రామ్ సత్యనారాయణ తనపై తన భార్య చూపిస్తున్న ప్రేమతో అప్పుడప్పుడూ అపరాధ భావానికి గురవుతుంటాడు. ఇంతలోనే స్పెయిన్ నుంచి మానస ఇండియాకి వస్తుంది. ఆమె వచ్చాక ఏం జరిగింది? ఇద్దరి మధ్య బంధం కొనసాగిందా? భార్య బాలామణికి ఈ విషయం తెలిసిందా?రామ్ అలియాస్ సత్యకు పెళ్లయ్యిందనే విషయం తెలిశాక మానస ఏం చేసింది? తదితర విషయాల్ని తెరపై హృద్యంగా చిత్రీకరించారు. ఇద్దరమ్మాయిల మధ్య నలిగిపోయిన చాలా మంది కథానాయకుల్ని, కథల్ని గుర్తు చేస్తుంది ఈ చిత్రం. కానీ, హాస్యంపై మాత్రం ప్రత్యేకంగా దృష్టిపెట్టారు. సందర్భోచితమైన హాస్యంతో సినిమా సరదా సరదాగా సాగుతూ, మంచి కాలక్షేపాన్నిస్తుంది. కిశోర్ తిరుమల సినిమాల్లో కథానాయకులు సరికొత్తగా కనిపిస్తుంటారు. ఈ సినిమా లోనూ అదే పునరావృతమైంది. రవితేజ కొత్తగానే కనిపించారు. ఆయన లుక్, పాత్రలో ఒదిగిపోయిన తీరు, అలవోకగా ఆయన వినోదం పంచిన తీరు బాగుంది. ఆయన గత సినిమాలతో పోలిస్తే ఇది ఎంతో ఉపశమనం. స్పెయిన్ నేపథ్యంలో కథ మొదలవుతుంది. సత్య, వెన్నెల కిశోర్, సునీల్ తదితరులతో రవితేజ చేసే హంగామా బాగా నవ్విస్తుంది. మానస శెట్టి ఇండియాకి వచ్చినప్పటి నుంచి సినిమా మరింత సందడిగా మారిపోతుంది.

విరామ సన్నివేశాల వరకూ సినిమా ఆసక్తికరంగా అనిపిస్తుంది. ఆ తర్వాతే కథలో సంఘర్షణ తగ్గింది. మానస శెట్టికి తోడుగా మరో శెట్టి పాత్ర తోడై సన్నివేశాలు సాగిపోతాయే తప్ప కథలో మాత్రం కొత్తగా మారేదేమీ ఉండదు. తొలి సగభాగం తరహాలోనే కథానాయకుడు ఇద్దరు హీరోయిన్ల మధ్య నలిగిపోవడం కనిపిస్తుంటుంది. కాకపోతే బాబాయ్ అంటూ త్రినేత్ర పాత్ర చేసే హంగామా కాస్త నవ్వుల డోసుని పెంచుతుంది. స్పెయినా.. పెయినా.. అంటూ కథలో కొత్త టెన్షన్ మొదలవుతుంది. దాంతో పతాక సన్నివేశాల్లో సంఘర్షణ మోతాదు పెరుగుతుందేమో అనుకుంటాం. కానీ, అందుకు భిన్నంగా ఇలాంటి సమస్యలకు ఓ కొత్త పరిష్కారాన్ని చూపించి.. కథానాయకుడితో ఓ కొత్త విషయాన్ని చెప్పించి కథని ముగించారు. చాలా సార్లు చూసినట్టుగా, అసలు ఉందా లేదా అనిపించే కథతోనే దర్శకుడు నవ్వులు పండించాడు. సోషల్ మీడియాను అనుసరించే వాళ్లను ఇందులోని సంభాషణలు మరింత అలరిస్తాయి. పాటలకు తగ్గట్టుగా సన్నివేశాల రచన సాగలేదనిపిస్తుంది. మొత్తంగా కాలక్షేపానికి ఏమాత్రం ఢోకా లేదు. రవితేజ హుషారైన నటన ఈ సినిమాకి ప్రత్యేక ఆకర్షణ. పాత్రలో ఒదిగిపోయి, స్వేచ్ఛగా నవ్వులు పండించారు. ఆయన డ్యాన్సులు ఆకట్టుకుంటాయి. కథానాయికలు డింపుల్ హయాతి, ఆషికా రంగనాథ్ పర్వాలేదనిపిస్తారు. ఆషికా ట్రెండీగా కనిపించింది.
'వామ్మో వాయ్యో' పాటలో ఇద్దరి డ్యాన్స్ ఆకట్టుకుంటుంది. సునీల్, వెన్నెల కిశోర్, సత్య, మురళీధర్ గౌడ్, రోహన్.. పాత్రల నేపథ్యంలో పండిన కామెడీ ఈ సినిమాకి హైలైట్. సాంకేతిక విభాగాల్లో సినిమాటోగ్రఫీ, సంగీతం బాగా కుదిరాయి. స్పెయిన్ నేపథ్యంలో సాగే ప్రసాద్ మూరెళ్ల విజువల్స్ ఆకట్టుకుంటాయి. భీమ్స్ పాటలు, చిత్రీకరణ సినిమాకి ప్రధానబలం. కథ కన్నా కూడా వినోదానికే కిశోర్ తిరుమల పెద్ద పీట వేశారు.



## మనశంకరవరప్రసాద్....తొలిరోజు
# 84 కోట్లు వసూళ్లు

'పండగకు వస్తున్నాం.. హిట్ కొడుతున్నాం..' అంటూ సంక్రాంతికి ప్రేక్షకుల ముందుకువచ్చి సందడి చేశారు చిరంజీవి. అనిల్ రావిపూడి దర్శకత్వంలో తెరకెక్కిన 'మన శంకరవరప్రసాద్ గారు' జనవరి 12న విడుదలైంది. ప్రీమియర్స్ నుంచే ఈ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌కు హిట్ టాక్ రావడంతో మొదటిరోజు వసూళ్లపై అందరిలోను ఆసక్తి నెలకొంది. తాజాగా ఆ వివరాలను నిర్మాణ సంస్థ అధికారికంగా ప్రకటించింది. ప్రీమియర్స్‌తో కలిపి మొదటి రోజు ఈ సినిమా ప్రపంచవ్యాప్తంగా రూ.84 కోట్లు వసూలుచేసినట్లు వెల్లడించింది. 'మన శంకరవరప్రసాద్ గారు' బాక్సాఫీస్‌ను బద్దలు కొట్టేశారంటూ పోస్టర్‌ను పంచుకుంది. చిరంజీవి సరసన నయనతార నటించిన ఈ సినిమాలో వెంకటేశ్ అతిథి పాత్రలో సందడి చేశారు. కథేంటంటే..: శంకరవరప్రసాద్(చిరంజీవి)నేషనల్ సెక్యూరిటీ ఆఫీసర్. కేంద్రమంత్రి శర్మ (శరత్ సక్సేనా) రక్షణ బాధ్యతల్ని చూస్తుంటాడు. మంత్రి కూడా శంకరవరప్రసాద్‌ని తన కుటుంబసభ్యుడిలా చూస్తుంటాడు. భార్య శశిరేఖ (నయనతార) నుంచి వరప్రసాద్.. విడిపోయిన సంగతి తెలుసుకుని, ఓ బోర్డింగ్ స్కూల్‌లో చదువుతున్న తన పిల్లలతో కలిసి గడిపేలా ఏర్పాట్లు చేస్తాడు మంత్రి. పీఈటీగా ఆ స్కూల్‌లోకి అడుగుపెట్టిన శంకరవరప్రసాద్ తన పిల్లలకు చేరువయ్యాడా? అసలు భార్యతో ఎందుకు విడిపోయాడు? వాళ్ల పెళ్లి ఎలా జరిగింది? ఊహ తెలియని వయసులోనే తండ్రికి దూరమైన పిల్లలకు శంకరవరప్రసాదే తమ తండ్రి అనే విషయం ఎప్పుడు తెలిసింది?కర్ణాటకకు చెందిన మైనింగ్ బిజినెస్‌మ్యాన్ వెంకీ గౌడ (వెంకటేశ్)కీ, శశిరేఖకీ సంబంధం ఏమిటి? విడిపోయిన భార్యాభర్తలు తిరిగి కలుసుకున్నారా, లేదా? తదితర విషయాల్ని తెరపై చూసి తెలుసుకోవాల్సిందే.

## జపాన్‌లో పుష్ప-2 విడుదల

### జపాన్ చేరుకున్న హీరో అల్లు అర్జున్

ఇండియన్ బాక్సాఫీస్‌ను షేక్ చేసిన 'పుష్పరాజ్' ఇప్పుడు జపాన్ ప్రేక్షకులను అలరించేందుకు సిద్ధమయ్యాడు. జనవరి 16న జపాన్‌లో 'పుష్ప 2: ది రూల్' భారీ స్థాయిలో విడుదల కానున్న నేపథ్యంలో, ఈ చిత్ర ప్రమోషన్ల కోసం బన్నీ స్వయంగా రంగంలోకి దిగారు. ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ తన కుటుంబంతో కలిసి జపాన్ రాజధాని టోక్యోకు చేరుకున్నారు. సోమవారం హైదరాబాద్ ఎయిర్‌పోర్ట్‌లో



భార్య స్నేహా రెడ్డి, పిల్లలు అయాన్, అర్హలతో కలిసి కనిపించిన బన్నీ టోక్యో చేరుకున్నట్లు తెలుస్తుంది. టోక్యోలోని తన హోటల్ గది నుంచి నగర అందాలను చూపిస్తూ అల్లు అర్జున్ సోషల్ మీడియాలో షేర్ చేసిన ఫోటో ప్రస్తుతం వైరల్ అవుతోంది.సినిమా విషయానికి వస్తే.. జపాన్ పంపిణీ సంస్థలు 'గీక్ పిక్చర్స్', 'షోచికు' సంయుక్తంగా ఈ చిత్రాన్ని అక్కడ విడుదల చేస్తున్నాయి. జపాన్ ప్రేక్షకులకు కనెక్ట్ అయ్యేలా ఈ సినిమాను అక్కడ 'పుష్ప కున్రిన్' అనే టైటిల్‌తో విడుదల చేస్తున్నారు. సుకుమార్ దర్శకత్వంలో రూపొందిన ఈ చిత్రంలో రష్మిక మందన్న 'జాతర' ఎపిసోడ్ మరియు ఫహాద్ ఫాసిల్ పవర్‌ఫుల్ పర్ఫార్మెన్స్ జపాన్ ఆడియన్స్‌ను కూడా మెప్పిస్తాయని చిత్ర బృందం ధీమా వ్యక్తం చేస్తోంది.

## మీనాక్షి చౌదరి పండగ సందడి

### అనగనగా ఒకరాజుతో మళ్లీ నేడు రాక

టాలీవుడ్‌లో 'లక్కీ హీరోయిన్'గా పేరు తెచ్చుకున్న అందాల భామ మీనాక్షి చౌదరి ప్రస్తుతం వరుస సినిమాలతో ఫుల్ జోష్‌లో కొనసాగుతోంది. గత ఏడాది సంక్రాంతికి విడుదలైన 'వస్తున్నాం' సినిమాతో భారీ విజయాన్ని తన ఖాతాలో వేసుకున్న ఆమె, ఇప్పుడు మరోసారి పండగ సీజన్‌ను టార్గెట్ చేస్తోంది. యంగ్ హీరో నవీన్ పోలిశెట్టితో కలిసి నటించిన తాజా చిత్రం 'అనగనగా ఒక రాజు' తో ఈసారి కూడా ప్రేక్షకులను అలరించేందుకు సిద్ధమవుతోంది. ఇప్పటికే ఈ సినిమా నుంచి విడుదలైన టీజర్, ట్రైలర్, పాటలు మంచి స్పందన తెచ్చుకోగా, ప్రమోషన్స్‌లో మీనాక్షి చౌదరి ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తోంది. ముఖ్యంగా ప్రీ రిలీజ్ ఈవెంట్స్, ఇంటర్వ్యూల్లో ఆమె మాట్లాడిన సరదా వ్యాఖ్యలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.ఇటీవల ఓ ప్రమోషనల్ ఈవెంట్‌లో తనకు కాబోయే భర్త గురించి మాట్లాడిన మీనాక్షి చౌదరి, కొన్ని ఆసక్తికరమైన 'కండిషన్స్' పెట్టి అందరినీ నవ్వులు పూయించింది. తన భర్త డాక్టర్, నటుడు లేదా మిస్టర్ ఇండియా మాత్రం అసలు కాకూడదని స్పష్టం చేసింది. తాను ఇప్పటికే సినిమా రంగంలో ఉన్నానని, ఇంట్లో మరోసారి అదే ప్రొఫెషన్ అవసరం లేదని చమత్కారంగా వ్యాఖ్యానించింది. అంతేకాదు,
తన జీవిత భాగస్వామికి 100 ఎకరాల పొలం ఉండాలి అంటూ చెప్పిన మాటలు ఈవెంట్‌లో ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. వ్యవసాయం, పల్లెటూరి వాతావరణం అంటే తనకు చాలా ఇష్టమని తెలిపింది.





## వివాదంలో యశ్ టాక్సిస్

### మహిళా కమిషన్ నోటీసులు

కన్నడ స్టార్ నటుడు యశ్ హీరోగా గీతూ మోహన్‌దాస్ దర్శకత్వంలో తెరకెక్కుతోన్న 'టాక్సిక్' చిత్రం ప్రస్తుతం వివాదంలో చిక్కుకుంది. ఈ సినిమా టీజర్‌ను ఇటీవల చిత్రబృందం విడుదల చేసిన విషయం తెలిసిందే. అయితే ఈ సినిమా టీజర్‌లో అశ్లీలతతో పాటు అభ్యంతరకర సన్నివేశాలు ఎక్కువగా ఉన్నాయంటూ ఆమ్ ఆద్మీ పార్టీ నేతలు కర్ణాటక రాష్ట్ర మహిళా కమిషన్‌కు ఫిర్యాదు చేశారు. ఆప్ రాష్ట్ర కార్యదర్శి ఉషా మోహన్ ఈ ఫిర్యాదులో పేర్కొంటూ.. టీజర్‌లోని దృశ్యాలు పిల్లల మానసిక ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావం చూపేలా ఉన్నాయని, తక్షణమే ఈ టీజర్‌ను సామాజిక మాధ్యమాల నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు. ఈ అంశాన్ని తీవ్రంగా పరిగణించిన మహిళా కమిషన్ వెంటనే రంగంలోకి దిగింది. టీజర్‌లోని అభ్యంతరకర దృశ్యాలను క్షుణ్ణంగా పరిశీలించి, తగిన చర్యలు తీసుకోవాల్సిందిగా సెన్సార్ బోర్డుకు లేఖ రాసింది. అంతేకాకుండా, దీనిపై పూర్తిస్థాయి నివేదికను సమర్పించాలని ఆదేశించింది. 'ఎ ఫెయిరీటేల్ ఫర్ గ్రోనప్స్' అనే ఉపశీర్షికతో రూపొందుతున్న ఈ చిత్ర గ్లింప్స్‌లో ఇంటిమేట్ సన్నివేశాలు ఎక్కువగా ఉండటంతో నెట్టింట పెద్ద ఎత్తున విమర్శలు వస్తున్నాయి. అయితే ఈ విమర్శలపై దర్శకురాలు గీతూ మోహన్‌దాస్ కాస్త ఘాటుగానే స్పందించారు.

## ద రాజాసాబ్ సంక్రాంతి దూకుడు



**నాలుగు రోజుల్లోనే రూ. 200 కోట్ల క్లబ్‌లో చేరిక**

పాన్ ఇండియా నటుడు ప్రభాస్ నటించిన లేటెస్ట్ హారర్-కామెడీ ఎంటర్‌టైనర్ 'ది రాజా సాబ్' బాక్సాఫీస్ వద్ద పరుగులు పెడుతుంది. మారుతి దర్శకత్వంలో జనవరి 9న సంక్రాంతి కానుకగా విడుదలైన ఈ చిత్రం మిక్స్‌డ్ టాక్ తెచ్చుకున్న విషయం తెలిసిందే. అయితే ఈ సినిమా మిక్స్‌డ్ టాక్ కలెక్షన్లపై ఎటువంటి ప్రభావాన్ని చూపలేకపోయింది. తాజాగా ఈ సినిమా నాలుగు రోజుల్లోనే రూ. 200 కోట్ల క్లబ్‌లో అధికారికంగా అడుగుపెట్టింది. విడుదలైన మొదటి రోజే రూ. 100 కోట్లకు పైగా గ్రాస్ వసూలు చేసిన ప్రభాస్, తాజాగా నాలుగు రోజుల్లోనే ప్రపంచవ్యాప్తంగా రూ. 201 కోట్ల గ్రాస్ మార్కును అందుకున్నారు. సోమవారం వసూళ్లలో కొంత తగ్గుదల కనిపించినప్పటికీ ఓవరాల్‌గా సినిమా ఇంకా నిలకడగా కొనసాగుతోంది. సినిమాపై విమర్శకుల నుంచి, సోషల్ మీడియాలో మిశ్రమ స్పందన వచ్చినప్పటికీ, ప్రభాస్ క్రేజ్ ముందు అవేవీ నిలవడం లేదు. ముఖ్యంగా ఫ్యామిలీ ఆడియన్స్ ఈ చిత్రానికి బ్రహ్మరథం పడుతున్నారు. ప్రభాస్ వింటేజ్ కామెడీ టైమింగ్, డ్యాన్స్ మరియు మారుతి మార్క్ ఎంట్టన్‌మెంట్ ప్రేక్షకులను థియేటర్లకు రప్పిస్తున్నాయి. ప్రేక్షకుల ఫీడ్‌బ్యాక్ మేరకు, చిత్ర బృందం ఇటీవలే ప్రభాస్ 'ఓల్డ్ అవతార్'కు సంబంధించిన సుమారు 11 నిమిషాల నిడివి గల కొత్త సన్నివేశాలను సినిమాకు జత చేసింది. ఈ మార్పు తర్వాత థియేటర్లలో రెస్పాన్స్ మరింత పెరిగిందని, ముఖ్యంగా సెకండ్ హాఫ్ ఇప్పుడు మరింత ఎంట్టంలనింగ్‌గా ఉందని ఫ్యాన్స్ అభిప్రాయపడుతున్నారు.

Printed, Published and Owned by **POLOJU SRINIVASA CHARY**,and **Printed at SURYA DIGITAL PRINTERS,** H.No.132, Markondeya Nagar, Choutuppal Municipality, YadadriBhuvanagiri District, Telangana State508252., and Published at H.No. 132, Markondeya Nagar, Choutuppal Municipality, YadadriBhuvanagiri District, Telangana State508252. **Editor: POLOJU SRINIVASA CHARY. RNI No: TGTEL/25/A0305,** Cell:9985389183. **Email Id:vaarthavedhikasurya2025@gmail.com**